

రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహరి
	శుక్రవారం	శనివారం
కర్నూలు	6:34	4:59
నంద్యాల	6:31	5:59

పూర్తిగా బయటపడిన సంగమేశ్వరాలయం



పూర్తిస్థాయిలో బయటపడిన సంగమేశ్వరాలయం



ప్రస్తుతం గర్భాలయంలో అడుగున్నర మేర నీటి నిల్వలు ఉండటంతో వేప దారు శివలింగ దర్శనం

ఆత్మకూరు/కొత్తపల్లి, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సప్తనదుల సంగమ ప్రదేశంలోని సంగమేశ్వరాలయం జలదిగ్బంధం నుంచి పూర్తిస్థాయిలో బయటపడింది. శ్రీశైల జలాశయం నుంచి గణనీయంగా నీటి విడుదల జరగడంతో గురువారం ఉదయానికే ఆలయ ప్రాంగణంతో పాటు క్షేత్రానికి వెళ్లే మార్గం పూర్తి స్థాయిలో బయట పడింది. కొంతమేర కలుగుతోంది. 2023లో జూలై చివరి వారంలో నీటమునిగిన సంగమేశ్వరుడు అదే ఏడాది డిసెంబరులో జలదిగ్బంధం వీడి భక్తులచే పూజలందుకున్నాడు. అయితే 2024 జూలై 23న నీటమునిగిన సంగమేశ్వరాలయం 241 రోజుల పాటు జలాధివాసమై తిరిగి బయల్పడింది. సంగమేశ్వరాలయం బయల్పడటంతో ఆలయ ప్రధాన అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నదీజలాల్లోని వేపదారు శివలింగానికి ప్రారంభ పూజలతో పాటు పలు ఉప ఆలయాల్లోని దేవతామూర్తులకు పూజలు చేపట్టారు. సోమవారం నుంచి సంగమేశ్వరాలయంలో పూర్తిస్థాయిలో పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు తెలుస్తోంది.



ఎవర్నీ వదలకుండా దోచుకోవడమే ఆయన మొదటి పని అయితే నోటికొచ్చినట్టు బండ బూతులు తిట్టడం రెండో పని. గట్టిగా అరవడం, తిట్ల దండకం అందుకోవడం వంటి చర్యలతో ముందుగా షాపుల యజమానులు, రోడ్డు సైడు వ్యాపారులను భయాందోళనకు గురి చేస్తాడు. ఆ తరువాత వారి నుంచి మామూళ్లు రాబట్టడానికి తన డ్రైవర్, రైటర్‌ను ఉసిగొల్పుతాడు. ఇలా పెద్ద పెద్ద షాపింగ్ కాంపెక్స్ యజమానులు మొదలుకొని రోడ్డు సైడు వ్యాపారుల వరకు ఆయనకు డబ్బులు ముట్టజెప్పాల్సిందే. అలాగే నగరంలోకి వచ్చే మట్టి, ఇసుక తదితర టిప్పర్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తాజాగా ఆటో స్టిక్కర్ల పేరుతో దోపిడీ చేస్తున్నారని సమాచారం.





వసూల్ రాజా..!

నంద్యాల, మార్చి 20(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో పని చేసే ఓ పోలీసు అధికారిపై పోలీసు వృత్తిలోకి వచ్చిన మొదట నుంచే అనేక ఆరోపణలు ఉన్నట్లు ఆ శాఖ వర్గాల నుంచి తెలుస్తోంది. ఇతర జిల్లాల్లో పని చేసిన సందర్భాల్లోనూ పలు అవినీతి ఆరోపణలు రావడంతో శాఖ పరమైన చర్యలకు గురైనట్లు సమాచారం. అయినప్పటికీ సదరు అధికారిలో మాత్రం మార్పు కనిపించడం లేదు. వాహనాచోదకులు, హోటళ్ల, వ్యాపార దుకాణాదారులు, పలు షాపింగ్ మాల్స్ యజమానాలు అనే తేడా లేకుండా ట్రాఫిక్ నిబంధనల పేరుతో సదరు అధికారి బెదిరింపులు, బూతు పురాణాలతో హడలెత్తిస్తున్నారు. తమ కింద పని చేసే సిబ్బందిపై కూడా ఇదే తరహాలో తిట్ల దండకం అందుకుంటారని ఆశాఖ వర్గాల్లోనూ చర్చ ఉంది. ఈ నేపథ్యంలో కొందరు సిబ్బంది సదరు అధికారి కింద పని చేయకలేక.. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోగా.. మరికొందరు తాజాగా బయటకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

- డ్రైవర్, రైటర్‌ను అడ్డుపెట్టుకొని ఓ ట్రాఫిక్ పోలీసు అధికారి దందా
- రోడ్డు సైడు వ్యాపారులనూ వదలని వైనం
- ఇసుక, మట్టి టిప్పర్ల నుంచి నెలవారీ మామూళ్లు
- ఆటో స్టిక్కర్ల పేరుతోనూ దోపిడీ
- నోరు తెరిస్తే బూతు పురాణమే
- హడలెత్తిపోతున్న షాపుల యజమానులు

ట్రాఫిక్ సమస్య పేరుతో వసూళ్లు

నగరంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ సమస్య ఉన్న విషయం తెలిసిందే. మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా భవనాలకు అనుమతులు ఇవ్వడంతో ఆయా యజమానులు సైతం రోడ్లను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేసేశారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు కూడళ్లలో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువైంది. ఇదే అదునుగా భావించి సదరు ట్రాఫిక్ పోలీసు అధికారి నిబంధనల పేరుతో వాహనచోదకుల నుంచి ఫుట్‌పాత్ దుకాణాలు, పలు హోటళ్లు, షాపింగ్ మాల్స్, మద్యం దుకాణాలు, బార్‌ల వరకు నెలవారీ మామూళ్లకు తెరలేపారని సమాచారం. ఇది చాలదన్నట్లు.. నగరంలో ఇసుక, మట్టి, కంకర తరలించే వాహనాలపై తమదైన శైలిలో అధిక లోడు, బడా వాహనాలు, అక్రమ రవాణా పేరుతో బెదిరించి వీరితో కూడా నెలవారీ మామూళ్లు పెద్దఎత్తున వసూలు చేస్తున్నారని తెలిసింది. ఇటీవల నగరంలో ఓ హోటల్ యజమానితో కూడా సదరు పోలీసు అధికారి వాగ్వాదానికి దిగి ఆ తరువాత చేతివాటం ప్రదర్శించారని సమాచారం. ప్రధానంగా మంత్రి ఫరూక్ క్యాంప్ కార్యాలయం సమీపంలోని ఓ కూల్ డ్రింక్ షాపు ఫుట్‌పాత్ మీద పెట్టారని బెదిరించి రూ. 25 వేలు తీసుకున్నట్లు సమాచారం. ఇలా పలు దుకాణాదారులను బెదిరించి అక్రమ వసూళ్లకు బరితెగించారని బాధిత వర్గాల నుంచి తెలిసింది. జరిమానాల విషయంలోనూ ఈ ముగ్గురు చేతివాటం ప్రదర్శించి సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. కోర్టుకు వెళ్లే వాహనాదారుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేసి క్యాష్ చేసుకుంటున్నారని తెలిసింది.

ఆటో స్టిక్కర్ల పేరుతోనూ దోపిడీ..

సదరు అధికారి తమదైన శైలిలో అందినకాడికి దోచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నారనే ప్రచారం నగరంలో జోరుగా ఉంది. పై నుంచే వచ్చే అక్రమ ఆదాయం చాలదన్నట్టుగా భావించి.. నగరంలోని ఆటోలకు స్టిక్కర్లు వేయడం మొదలెట్టాడు. ఈ క్రమంలో ఆయా ఆటోలకు రేడియం స్టిక్కర్ వేయడం అంటే... రూ. 150 నుంచి.. రూ. 250 వరకు ఖర్చు అవుతుందనే విషయం అందరికీ తెలిసిందే. అయితే సదరు అధికారి ఇక్కడ కూడా తమదైన శైలిలో చేతివాటం ప్రదర్శించి ఒక్కొక్క ఆటో నుంచి సుమారు.. రూ.400 నుంచి..రూ. 1000 వరకు వసూలు చేశారని సమాచారం. ఇదే క్రమంలో రికార్డులు సక్రమంగా లేకపోతే అంతే సంగతులు. రికార్డులు సక్రమంగా లేవని సాకుగా చూపి రూ.1500 నుంచి రూ. 3000 వరకు అక్రమంగా వసూలు చేశారని బాధిత వర్గాల నుంచి తెలుస్తోంది. ఈ వ్యవహారమంతా కూడా ఓ ఏజెన్సీ ద్వారా సాగిందని సమాచారం. అయితే ఇందులో సిబ్బంది పాత్ర కూడా ఎక్కువ ఉందని సమాచారం. ఒక్క మాటలో చెప్పాలంటే ఆటో స్టిక్కర్ల రూపంలోనూ సదరు పోలీసు అధికారి ఇలా అక్రమ వసూళ్లకు తెరలేపడం చర్చనీయాంశంగా మారింది.



నగరంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్

మిగతా 6వ పేజీలో

పెరిగిన పత్తి ధర

క్వింటం గరిష్ఠంగా రూ. 7,699



ఆదోని మార్కెట్‌కు విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడి

ఆదోని అగ్రికల్చర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పత్తి ధర రోజురోజుకూ పెరుగుతోంది. గురువారం పత్తి ధర క్వింటాలు గరిష్ఠం రూ. 7,699 పలికింది. వారం రోజుల్లో క్వింటానికి రూ.400పైగా ధర పెరిగింది. ఆర్థిక సంవత్సరం ముగిస్తుండడంతో పత్తి ధరల్లో కదలికలు వచ్చాయి. గత నెల రోజులుగా స్థిరంగా ఉన్న ధరలు మళ్లీ పెరుగుతుండడంతో పత్తి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దూది బేళ్ల ఎగుమతులు పెరగడంతో, అంతర్జాతీయ మార్కెట్‌లో ధరుల పెరగడం స్థానిక మార్కెట్ యార్డ్‌లో పత్తి ధరలు పెరగడానికి కారణమైందని వ్యాపారులు చెబుతున్నారు. 664 క్వింటాళ్ల పత్తి విక్రయానికిరాగా వాటి కనిష్ఠ ధర రూ.5,089, గరిష్ఠ ధర రూ. 7699, మధ్యస్థ ధర 7,379 పలికింది.

పబ్లిక్ నోటీస్

తేది:21-03-2025

నంద్యాల జిల్లాలకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ టెంటారీ రెన్యూవబుల్స్ ఇండియా క్లస్టర్ వన్ ప్రైవేట్ లిమిటెడ్, గురుగ్రామ్, హర్యానా వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్టిగేజ్, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, డిపాజిట్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్‌లు, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

వ. నం	రైతు పేరు	ఖాతా నెం.	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	గ్రామం	మండలం
1.	టి.శ్రీనివాసులు S/o తిమ్మన్న	328	76	8.56	మల్కాపురం	డోన్
	టి.శ్రీనివాసులు S/o తిమ్మన్న	328	127	2.18	మల్కాపురం	డోన్
	షేక్ ఖాజా హుస్సేన్ S/o షేక్ పీరా సాహెబ్		77-1	0.53	మల్కాపురం	డోన్
	షేక్ ఖాజా హుస్సేన్ S/o షేక్ పీరా సాహెబ్	65	77-2	0.81	మల్కాపురం	డోన్
2.	సి.లక్ష్మీదేవి W/o సి.సుధాకర్	1921	407-3	1.18	కొచెరువు	డోన్
	సి.లక్ష్మీదేవి W/o సి.సుధాకర్	1921	407-4	1.40	కొచెరువు	డోన్
	సి.వెంకటేష్ S/o సి.సుధాకర్	1966	407-4	2.58	కొచెరువు	డోన్
	హెచ్.వెంకట రమణయ్య S/o హెచ్.నారాయణ	1910	407-2	2.96	కొచెరువు	డోన్
3.	బి.మనోహరమ్మ W/o బి.రామచంద్రారెడ్డి	1204	462-B	4.32	మల్కాపురం	డోన్
	బి.రామచంద్రారెడ్డి S/o గుర్రెడ్డి	817	462-C	2.74	మల్కాపురం	డోన్
	వై.వెంకటేశ్వర్లు S/o పెద్ద నాగయ్య	1245	462-C	6.80	మల్కాపురం	డోన్
4.	వి.వెంకటలక్ష్మి W/o వి.తిమ్మా నాయుడు	1949	315-1	1.76	మల్కాపురం	డోన్
	వి.నాయుడు S/o వి.తిమ్మా నాయుడు	1887	315-1	0.87	మల్కాపురం	డోన్
	బంగి కృష్ణ S/o పెద్ద ఈశ్వరయ్య	645	315-1A	0.89	మల్కాపురం	డోన్
	వి.రామకృష్ణ S/o నదిపి సుబ్బన్న	293	315-2	1.80	మల్కాపురం	డోన్
	వి.లక్ష్మీదేవి W/o కంబగిరి స్వామి	1545	315-7	2.63	మల్కాపురం	డోన్
	వి.లక్ష్మీదేవి W/o కంబగిరి స్వామి	1545	315-8	2.55	మల్కాపురం	డోన్
5.	మస్యం లక్ష్మి W/o యం.రమేష్	692	146	2.00	రంగాపురం	బేతంచెర్ల
	కె.చిన్న తిరుపాల్ S/o మద్దయ్య	914	146	2.50	రంగాపురం	బేతంచెర్ల
	డి.నారాయణ S/o ఉన్నం వెంకటయ్య	1643	146	7.00	రంగాపురం	బేతంచెర్ల
	K.ఎల్లయ్య S/o జి.పెద్దగుర్రప్ప	727	159	1.50	రంగాపురం	బేతంచెర్ల
6	Y.B.రంగవేణి W/o Y.N.సోమేశ్వరుడు	1123	314-A	2.77	గుంటుపల్లి	బేతంచెర్ల
	జి.సోమన్న S/o పెద్ద పక్కీరయ్య	453	314	1.07	గుంటుపల్లి	బేతంచెర్ల
7.	యం.సుధాకర్ S/o యం.పెద్ద మద్దిరెడ్డి	339	323	0.69	కొత్తపల్లె	బేతంచెర్ల
	యం.సుధాకర్ S/o యం.పెద్ద మద్దిరెడ్డి	339	325-A	1.99	కొత్తపల్లె	బేతంచెర్ల
	యం.సుధాకర్ S/o యం.పెద్ద మద్దిరెడ్డి	339	325-B1	0.79	కొత్తపల్లె	బేతంచెర్ల
	యం.బలరాముడు S/o పెద్ద మద్దిలేటి	340	323	0.70	కొత్తపల్లె	బేతంచెర్ల
	యం.బలరాముడు S/o పెద్ద మద్దిలేటి	340	325-A	1.99	కొత్తపల్లె	బేతంచెర్ల
	యం.బలరాముడు S/o పెద్ద మద్దిలేటి	340	325-B1	0.79	కొత్తపల్లె	బేతంచెర్ల
	ఎ.మధు మోహన్ S/o ఎ.పుల్లారెడ్డి	1001	329-A1A	1.38	కొత్తపల్లె	బేతంచెర్ల
	ఎ.రామ్‌మోహన్ S/o ఎ.పుల్లారెడ్డి	998	329-A1B	1.38	కొత్తపల్లె	బేతంచెర్ల
	ఎ.సూరిబాబు S/o ఎ.పుల్లారెడ్డి	1000	329-A1C	1.38	కొత్తపల్లె	బేతంచెర్ల
8.	వి.నాగరాజు S/o సుబ్బరత్నం	1203	191-2A	4.45	మల్కాపురం	డోన్
	వి.నాగేశ్వరరావు S/o వి.సుబ్బరత్నం	1901	191-2-A	2.45	మల్కాపురం	డోన్
	కె.శ్రీనివాసులు S/o కె.బలరాముడు	5157	191-2-A1	2.00	మల్కాపురం	డోన్

శ్రీ V.A.N. మూర్తి, లా ఛాంబర్స్ : 8-2-120/86/9,303, 3వ అంతస్తు, GK టైమ్స్ స్క్వేర్, ఎదురుగా: పార్క్ హయత్ హోటల్ బంజారా హిల్స్ రోడ్ నెం.2, హైదరాబాద్-500034, తెలంగాణ. మొబైల్ నంబర్ : +91 99668 07021
ఇమెయిల్ : vm305239@gmail.com, prataplawofficehyd@gmail.com

నేడు నేర సమీక్ష సమావేశం

- అవినీతి పోలీసు అధికారుల్లో కలవరం

నంద్యాల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నగరంలో జిల్లా పోలీసు కార్యాలయంలో నేడు (శుక్రవారం) నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అయితే ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన 'గాడి తప్పుతున్న ఖాకీలు' నేరం.. ఘోరం కథనాలు జిల్లా పోలీసు శాఖలో అలజడి రేపింది. పైగా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నెల రోజుల పాటు సెలవులో వెళ్లి తాజాగా విధుల్లో చేరడం జరిగిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయా కథనాలపై కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ విచారణకు ఆదేశించిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు జరిగే నెలవారీ నేర సమీక్షా సమావేశంతో పలు కీలక అంశాలు చర్చకు దారీ తసే అవకాశం ఉందని సమాచారం. దీంతో ఆయా కథనాల పరంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు పోలీసు అధికారుల్లో కలవరం మొదలైంది. సమీక్షలో జిలా బాస్.. ఎవరిపై ఎలా.. వ్యవహిరిస్తారో..? ఎలాంటి హెచ్చరిక లు ఉంటాయో..? అని ఆయా పోలీసుల్లో ఆందోళన మొదలైంది. ఇదిలా ఉండగా.. ఆయా కథనాల పరంగా.. సుమారు ఐదు మంది సీఐలు, కొందరు ఎస్‌ఐలపై జిల్లా పోలీసు బాస్ త్వరలో చర్యలు తీసుకునే విధంగా నివేధిక సిద్ధం చేస్తున్నట్లు పోలీసు వర్గాల నుంచి తెలిసింది. డీఎస్పీలపై కూడా తగిన నివేధిక సిద్ధం చేసి పంపినట్లు సమాచారం. ఏది ఏమైనా నేడు జరిగే నెలవారీ నేర సమీక్షా సమావేశం మాత్రం ఆశాఖ వర్గాల్లో కలవరం రేపుతోంది. కాగా.. నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ట్రాఫిక్ పోలీసులపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ

విద్యుత్ ఈఈ శ్రీనివాసులురెడ్డి



నంద్యాల కల్చరల్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గృహ వినియోగదారులకు అదనపులోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50శాతం రాయితీ ఇస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఒక కిలోవాట్‌కు డవలప్‌మెంట్ చార్జీలు 2వేలు రూపాయలు చెల్లించాల్సి ఉండేదన్నారు. ప్రస్తుతంప్రస్తుతం 50శాతం రాయితీతో రూ.1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశం జూన్ 30వ తేదీ వరకు ఏపీఎస్పీడీసీఎల్ వెబ్‌సైట్‌లో గానీ, విద్యుత్ ఉప కేంద్రంలోని అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కాబట్టి అదనపు లోడ్ కలిగిన గృహవినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈఈ తెలిపారు. కాని సెక్యూరిటీ డిపాజిట్‌లో ఎలాంటి మార్పు ఉండదని చెప్పారు. కిలో వాట్‌కు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.200 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఆత్మకూరులో ఘరానా మోసాలు..!






- యూపీఐ యాప్‌ల పేరిట నగదు స్వాహా
- సైబర్ క్రైమ్‌లో చిక్కి నష్ట పోతున్న అమాయకులు
- రికవరీల్లో బాధితులనే బలిచేస్తున్న అధికారులు

ఆత్మకూరు, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ప్రాంతంలో సైబర్ మోసగాళ్ల రెచ్చిపోతున్నారు. సైబర్ నేరగాళ్ల ఇతరుల బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడం, ఫోన్లు చేసి మోసపూరితమైన మాటలతో అకౌంట్లలో డబ్బులు వేయించుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ నేరాలు పోలీసుల దృష్టికి వెళ్లినా.. ప్రయోజనం లేకపోయింది. గత కొంతకాలంగా ఆత్మకూరు పట్టణంలోని పలు దుకాణదారుల వద్దకు గుర్తు తెలియని అపరిచితులు వెళ్లి తమకు అత్యవసరంగా నగదు అవసరముందని, ఫోన్‌పే చేస్తామని నగదు ఇమ్మని ప్రాధేయపడుతున్నారు. అంతేకాదు.. నగదు ఇస్తే కొంత అమౌంట్ కూడా అదనంగా ఇస్తామని అత్యాశకు గురి చేస్తున్నారు. అసలు విషయం తెలుసుకోని ఎంతో మంది అమాయకులు ఆగంతకుల వద్ద నుంచి ఫోన్‌పే చేయించుకుని వారికి నగదు ఇచ్చేస్తున్నారు. ఆ విధంగా సొమ్ము పొందిన వెంటనే అగంతకులు అదృశ్యమవుతున్నారు. అయితే అవి అప్పటికే సైబర్ ఫ్రాడ్ కింద ఇతరుల వద్ద దోచుకుని ఫోన్‌పే ద్వారా మరొకరికి చేరడంతో కొద్ది గంటల్లోనే వ్యవధిలోనే ఫోన్‌పే ద్వారా వచ్చిన అమౌంట్‌ను సైబర్ క్రైమ్ విభాగం అధికారులు గుర్తించి ఫ్రాడ్ కింద ఆ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో ఫ్రీజింగ్‌లో ఉంచేస్తున్నారు.

రూ.55 వేలు కాజేశారు

ఆత్మకూరు పట్టణంలోని నేతాజీనగర్‌లో ఈ నెల 7వ తేదీన ఓ దుకాణాదారుని వద్దకు ఓ వ్యక్తి వచ్చి తాను రూ.55 వేలు ఫోన్‌పే చేస్తానని తనకు క్యాష్ ఇవ్వాలని కోరారు. అసలు విషయం తెలుసుకోలేని ఆ వ్యాపారి అతని నుంచి రూ.55 వేలు ఫోన్‌పే చేయించుకుని నగదు ఇచ్చేశాడు. సరిగ్గా గంటన్నర వ్యవధిలోనే ఆ సొమ్మును పొగొట్టుకున్న బాధితురాలు 1930 ద్వారా సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఫోన్‌పే ద్వారా వచ్చిన రూ.55 వేలను ఫ్రీజింగ్‌లో ఉంచారు. దీంతో దిక్కుతోచని ఆ బాధితుడు బ్యాంకు అధికారులను ఆశ్రయించగా జరిగిన వాస్తవాన్ని వివరించారు. ఆ తర్వాత అతను స్థానిక పోలీసుస్టేషన్‌లో సంప్రదించినప్పటికీ తామేమీ చేయలేమని సమాధానం ఇచ్చారు. చివరకు హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని ఓ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బాధితురాలికి రూ.55వేలు చెల్లిస్తే ఫ్రీజింగ్ తొలగించి కేసు క్లోస్ చేస్తారని చెప్పడంతో బాధితుడు కంగుతినాల్సిన పరిస్థితి.

పర్యావరణంలో అడవి కేంద్రస్థానంలో ఉంటుంది. ప్రకృతిలోని సకల జీవరాశుల మనుగడకు అడవులే అమ్మలా అండగా ఉంటాయి. వర్షాలు కురవడానికి, కాలుష్యాన్ని నివారించేందుకు అడవులు రక్షణ కవచాలు. అడవులు ప్రకృతి నిధులుగా, సహజ సంపదలుగా మానవాళిని కాపాడుతూ ఉంటాయి. వేల సంవత్సరాల నుంచి భారతీయ నాగరికతలో అడవుల ప్రాధాన్యత మహత్తరమైనది. అయితే ప్రభుత్వ విధానాల వల్ల విలువైన అటవీ సంపద ఏటేటా అంతరిస్తోంది. దీని పర్యావరణానికి విపత్తు కలుగుతోంది. మానవ అస్తిత్వానికే ముప్పు వాటిల్లుతోంది. అడవుల ప్రాముఖ్యతను ప్రచారం చేయడానికి ప్రపంచదేశాలన్నీ కలిసి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం.



అ.. అంటే అడవి

- అమ్మలాంటి అడవే ప్రాణికోటికి జీవనాధారం
- భూమిపై 31శాతం మాత్రమే అటవీ విస్తీర్ణం
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో కేవలం 19 శాతమే
- నేడు అంతర్జాతీయ అటవీ దినోత్సవం

ఆత్మకూరు, మార్చి 20: అడవే ప్రాణికోటికి జీవన ఆధారం అడవులు సమృద్ధిగా వుంటే సకాలంలో వర్షాలు కురుస్తాయి. వ్యవసాయరంగం ఊపందుకుంటుంది. తద్వారా మిగతా అన్ని రంగాలకు ప్రయోజనం కలుగుతుంది. వాతావరణ కాలుష్యం నియంత్రణలో ఉంటుంది. ప్రతిజీవికి శుద్ధమైన అక్సిజన్ లభ్యమవుతుంది. భూమి వేడెక్కకుండా చేయడంతో భూగర్భజలాలు పెరిగే అవకాశం లేకపోలేదు. ప్రపంచవ్యాప్తంగా అడవుల్లో కురిసే వర్షాల ద్వారా మూడోవంతు ప్రపంచ జనాభాకు దాహం తీరుస్తుందని ఐక్యరాజ్యసమితి లెక్కల ద్వారా తెలుస్తోంది. అడవులు అభివృద్ధి చెందితే వన్యప్రాణుల సంతతి మెరుగుపడుతుంది.

జనచైతన్యంతోనే అడవుల అభివృద్ధి సాధ్యం:

ప్రభుత్వ పర్యావరణ వ్యతిరేక విధానాల వల్ల అనేక ప్రకృతి వినాశక సంఘటనలు జరిగి మానవ మనుగడకే ప్రమాదంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో అడవుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగితే తప్ప అడవుల రక్షణ సాధ్యపడదని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, అభివృద్ధి విధానాల వల్ల అడవులు పెద్ద ఎత్తున ధ్వంసం అవుతున్నాయి. పర్యావరణ సమస్య అతి పెద్ద అంతర్జాతీయ సమస్యగా మారింది. 33శాతం ఉండాల్సిన అడవులు ప్రభుత్వ విధానాల వల్ల అంతరించిపోతున్నాయి. దీన్ని నిలదీయడానికి ప్రజలు చైతన్యవంతం కావాలని పర్యావరణ వేత్తలు అంటున్నారు. ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా, పర్యావరణ వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తుండగా ఇండ్లలో, పొలం గట్ల మీద మొక్కలు పెంచడం వల్ల సమస్య పరిష్కారం కాదనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. అటవీ చట్టాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం కార్పొరేట్లకు అనుమతులు ఇవ్వడం వల్ల అటవీ విపత్తు తీవ్రమైందనే గణాంకాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి.



జిల్లాలో 19శాతమే అడవుల విస్తీర్ణం

భూవిస్తీర్ణంలో 33శాతం అడవులు ఉంటేనే మానవ మనుగడకు విఘాతం ఉండదని నిపుణులు చెబుతున్నారు. అయితే మన ఉమ్మడి కర్నూలు జిల్లాలో మాత్రం 19శాతం మాత్రమే అడవుల విస్తీర్ణం వున్నట్లు అధికారి రికార్డుల ద్వారా తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 17,658 చ.కి.మీల విస్తీర్ణం వుండగా అందులో 3446చ.కిమీల విస్తీర్ణంలో మాత్రమే అడవులు విస్తరించాయి. అందులో 1228.11చ.కిమీల అటవీ విస్తీర్ణం ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ పరిధిలో ఉండటం గమనార్హం. కర్నూలు జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే అడవుల విస్తీర్ణం అంతగా లేని అనంతపురం లాంటి కరువు జిల్లాల పరిస్థితి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు.





అడవికి అండ ఆదివాసులే

వందల ఏళ్ల నుంచే అడవి తల్లికి ఆదివాసులే అండగా నిలుస్తున్నారు. గతంలో అటవీ రక్షణలో అధికారుల చెంచుల సాయాన్ని తీసుకునేవారు. అదే విధంగా అడవుల్లో ఎక్కడెక్కడ నీటినిల్వలు ఉన్నాయి, ఏఏ ప్రాంతాల్లో క్రూరమృగాలు సంచరిస్తాయి, అరుదైన వృక్షజాతులేంటి అనే విషయాలు చెంచులు సులభంగా గుర్తిస్తారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగించే గిరిజనులు అడవి తల్లికి కంటికి రెప్పలా కాపాడుకుంటారు. అయితే ప్రస్తుతం అటవీ రక్షణలో చెంచులకు అటవీశాఖ సరైన ప్రాముఖ్యత కల్పించడం లేదు.

అందరూ బాధ్యతగా వ్యవహరించాలి



అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. అడవుల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి. అడవుల సంరక్షణ కోసం అటవీ శాఖ ఎంతగానో కృషిచేసినా ప్రజల్లో చైతన్యం కలిగినప్పుడే అడవుల సంరక్షణ సాధ్యం.

- వి. సాయిబాబా, డిప్యూటీ డైరెక్టర్, ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్

వసూల్ రాజా

(5వ పేజీ తరువాయి)


నగరంలో ట్రాఫిక్

సదరు పోలీసు అధికారి ట్రాఫిక్‌లో పని చేస్తున్న సిబ్బందిపై ఒక్కొక్కరిపై ఒక్కో రకమైన భావనతో వ్యవహరిస్తుండటం ఆశాఖ వర్గాల్లో చర్చకు దారి తీసింది. కొందర్నైయితే విధుల పేరుతో పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎవరైనా సిబ్బంది ప్రశ్నిస్తే అంతే సంగతులు ట్రాఫిక్ ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో డ్యూటీ వేయడం.. బహిరంగానే బూతులు తిట్టడం వంటి చర్యలతో వారు మానసిక వేదనకు గురవుతున్నారు. సదరు పోలీసు అధికారి అక్రమార్జన గుట్టు బయట పడకుండా డ్రైవర్, సదరు స్టేషన్‌లోని రైటర్ చక్రం తిప్పుతున్నారని ఆ శాఖ వర్గాల నుంచి తెలిసింది. పైగా సదరు డ్రైవర్ ఏఆర్ నుంచి ఇక్కడికి వచ్చి ఏళ్ల తరబడి పాతుకుపోయారని తెలుస్తోంది. ఇదే క్రమంలో ఏళ్ల తరబడి ట్రాఫిక్‌లో పని చేసిన అనుభవం ఉండటంతో.. సదరు అధికారి కూడా సదరు డ్రైవర్‌ను అడ్డుపెట్టుకుని మరీ అక్రమ వసూళ్లు జోరుగా కొనసాగిస్తున్నారని సమాచారం.

వణికిపోతున్న వాహనచోదకులు, దుకాణదారులు..

సదరు ట్రాఫిక్ పోలీసు అధికారితో పాటు డ్రైవర్, రైటర్ వ్యవహారంతో స్టేషన్‌లో పని చేస్తున్న కొంతమంది సిబ్బందితో పాటు.. పలు వాహనచోదకులు, దుకాణాదారులు, హోటల్, షాపింగ్ మాల్స్ తదితర వ్యాపార సముదాయాల యజమానులు వణికిపోతున్నారు. ఏ సమయంలో ఎలాంటి బూ తులు ఆయన నోటి నుంచి వినాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ట్రాఫిక్ నిబంధనల పేరుతో ఈ ముగ్గురు చేస్తున్న అక్రమ వసూళ్లపై నంద్యాల జిల్లా కేంద్రంలో పెద్ద దుమారం రేగుతోంది. తనపై అధికారులు జిల్లా కేంద్రంలోనే ఉన్నప్పటికీ సదరు ట్రాఫిక్ పోలీసు అధికారి తీరు దురుసుగా ప్రవరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. పలువురు వ్యాపారులు, వాహనచోదకులు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

అక్రమాలకు పాల్పడితే చర్యలు...



ట్రాఫిక్ నిబంధనలను పేరుతో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్‌లో కొందరు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. త్వరలోనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. సిబ్బందికి ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకు రండి. అక్రమ వసూళ్లపై లోతుగా విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటాం.

-ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు
రూ. 7.89 కోట్లు: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 24 సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ.7.89 కోట్లు మంజూరయ్యాయని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం అన్ని శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మంజూరైన కొత్త టాయిలెట్‌ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి రూ.2.49 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. విలేజ్ లెవెల్ ఫాం మెషినరీ కింద డ్రోన్స్ మంజూరు చేసేందుకు 40 గ్రూపులను ఐడెంటిఫై చేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50 శాతం సబ్సిడీ యంత్ర పరికరాలును మార్చి 31లోపు రైతులకు అందజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న గోకులాల నిర్మాణాల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని, డ్వామా పీడీని ఆదేశించారు. విశ్వకర్మ యోజన కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో వెంకటనారాయణమ్మ, సీపీవో హిమప్రభాకర్ రాజు, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

కవితా...ఓ కవితా...!



నేడు ప్రపంచ కవితా దినోత్సవం

కర్నూలు కల్చరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): 'కుక్కపిల్లా...సబ్బుబిళ్లా...అగ్గిపుల్లా...కాదేదీ కవితకనర్హం, హీనంగా చూడకు దేన్నీ ! కవితామయమేనోయ్ అన్నీ!' అంటూ కవులను ప్రోత్సహిస్తూ 'ప్రపంచమొక పద్మవ్యూహం ! కవిత్వమొక తీరని దాహం..!!' అని కవితను ముగిస్తాడు మహాకవి శ్రీశ్రీ. ఈ కవితలో గొప్ప భావ సంపద ఇమిడి ఉన్నది. ఆధునిక కాలంలో యువ కలాలు తమదైన, పదునైన గొంతుతో కవిత్వానికి ప్రాణం పోస్తున్నారు. జిల్లాలో తరచుగా జరిగే సాహిత్య సభల్లో విడుదల అవుతున్న కవితా సంపుటాలే ఇందుకు ఉదాహరణ. సాహిత్యంలో కవిత్వానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు భాషలో ప్రాచీన కవిత్వం దశ ఒక పద్ధతిలో సాగితే, శ్రీశ్రీకి తర్వాత ఆధునిక సాహిత్యం అభ్యుదయ పథంలో నడిచింది. సామాజిక జీవన స్థితిగతులను ఎందరో కవులు తమ కలాల ద్వారాల జారువాల్చి, ప్రజల్లో సచేతన భావాలను నింపడంతో విజయం సాధించారు. ఇంకా సాధిస్తూనే ఉన్నారు. కవిత్వం చేసే గొప్ప ఉపకారం ఏమంటే మనిషి జీవితానుభవాన్ని పెంచడం, మనిషికి ఉన్నత గుణాలను అలవరచేలా చేయడం. ఈ నేపథ్యంలోనే యునెస్కో (ఐక్యరాజ్యసమితి-విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) 1999లో ఫ్రాన్స్ దేశంలోని పారిస్‌లో జరిగిన 30వ జాతీయ సమావేశంలో మార్చి 21న ప్రపంచ కవితా దినోత్సవాన్ని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా కవిత్వాన్ని చదవడం, రాయడం, బోధించడాన్ని ప్రోత్సహిస్తూ మానవ అనుభవ సారాన్ని సంగ్రహించడానికి, సృజనాత్మకత ఊహలను ప్రేరేపించడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

కవితా దినోత్సవ ఉద్దేశం ఇదీ...

ప్రపంచ కవితా దినోత్సవ ఉద్దేశం కవిత్వం ప్రాముఖ్యతను విస్తృత పరచడం. తద్వారా శాంతి, సమాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం. విద్యలో కవిత్వం పాత్ర ప్రాముఖ్యతను, కవిత్వం ద్వారా బహుభాషావాదం, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాలపై ఆయా దేశాలన్నీ దృష్టి సారించాయి. 2021లో కవితా దినోత్సవం ఇతివృత్తం 'కవిత్వంలో కొత్త స్వరాలు' ఇది ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

రమణీయం.. గోరంట్ల మాధవుడి రథోత్సవం


రథోత్సవం పాల్గొన్న భక్తులు, రథంపై ఉత్సవమూర్తులు


కోడుమూరు రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సాయం సంధ్యా వేళ.. హంద్రీతీరాన మాధవుడి రథోత్సవం భక్తులను పరవశింపజేసింది. రథోత్సవ ఆద్యంతం భక్తులు తన్మయత్వంతో గోవిందనామస్మరణ చేశారు. దీంతో హంద్రీతీరం మార్మోగింది. గోరంట్ల లక్ష్మీమాధవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం సాయంత్రం అశేష భక్తజనం మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. ఆలయంలో విశేష పూజలు, అభిషేకములు నిర్వహించారు. రథాన్ని సుగంధపూల తోరణాలతో ముస్తాబు చేశారు. అనంతరం సాయంత్రం ఆలయ అధికారులు, పూజారులు చేరుకుని రథశాల వద్ద శాస్త్రోక్తంగా పూజలు చేపట్టారు. సాత్విక బలిదానం గుమ్మడి, టెంకాయలు సమర్పించారు. వెంటనే భక్తులు రథాన్ని లాగుటకు పోటీ పడ్డారు. ఎదురుమండపం వరకు రథాన్ని లాగి తిరిగి రథమండపం చేర్చారు. ఆపై భక్తులు రథానికి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. సీఐ తబ్రేజ్ అధ్వర్యంలో కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ ఎస్ఐలు శ్రీనివాసులు, తిమ్మయ్య, తిమ్మారెడ్డి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈవో గుర్రెడ్డి, సిబ్బంది మురళి, టీడీపీ నాయకులు తిరములనాయుడు, దుబ్బన్న, సద్దల బాలకృష్ణ, సద్దల శీను, మధు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.


పది పవిత్ర రాత్రులు

- రంజాన్ మాసంలో అత్యంత కీలకం
- నేటి నుంచి ఆరంభం
- విద్యుత్ మెరుపులతో కళకళలాడుతున్న మసీదులు

కొలిమిగుండ్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : రంజాన్ పవిత్ర మాసంలో చివరి పది రోజులకు విశిష్టమైన ప్రత్యేత ఉంటుంది. మార్చి 2 నుండి పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుండి పది పవిత్ర రాత్రులు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జిల్లాలోని మసీదులు ప్రత్యేక అలంకరణలతో కళకళలాడుతున్నాయి. రంగు రంగుల విద్యుత్ దీపాలు, కాగితాల వెలుగులతో కొత్త శోభను సంతరించుకున్నాయి. అధిక సంఖ్యలో తరలివస్తున్న భక్తుల ప్రత్యేక ప్రార్థనలతో మసీదులు కిటకిటలాడుతున్నాయి.

రంజాన్ మాసాన్ని ప్రవక్త మూడు భాగాలుగా విభజించాడు. ఇందులో మొదటి పది రోజులు కారుణ్యం కోసం కాగా, తర్వాతి పది రోజులు విమోచనం కోసం. మిగిలిన చివరి పది రోజులు నరకాగ్ని నుంచి విముక్తి పొందేందుకు అల్లాహ్‌ను వేడుకోవడం. ఇలా చివరి పది రోజులకు మోక్షం లభించే రోజులుగా రంజాన్ మాసంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈపది రోజుల్లో వచ్చే బేసి రాత్రుల్లోనే దివ్య ఖురాన్ అవతరణ జరిగిందని అంటారు. అందుకనే అత్యంత భక్తి శ్రద్ధలతో ఈబేసి రాత్రుల్లో జాగరణ చేస్తూ మసీదుల్లోనే గడపడానికి భక్తులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. దీన్నే ఏతేకాఫ్ అంటారు. సంవత్సరంలోని రాత్రుల్లన్నింటిలోకెల్లా అత్యుత్తమ రాత్రిగా చెప్పబడే షబేఖదర్ ఈ చివరి పది రాత్రుల్లోనే వస్తుందని మత పెద్దలు బోధిస్తారు. ఈ రాత్రి వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైన రాత్రి అని ఖురాన్ వెల్లడిస్తోంది. ఈ పవిత్ర రాత్రి సృష్టి కర్త అల్లాహ్ ఆరాధనలో గడిపేవారికి వెయ్యి నెలల కంటే ఎక్కువ కాలం దైవారాధనలో గడిపిన పుణ్యఫలం లభిస్తుందని భక్తులు నమ్మకం. రంజాన్ మాసంలో ఫలానా రాత్రే షబేఖదర్ వస్తుందనే స్పష్టత లేదు. రంజాన్ మాసంలోని చివరి పది రోజుల్లో ఐదు పవిత్రమైన రాత్రుల్లో షబేఖదర్ ఖచ్చితంగా ఉంటుందని అంటారు. ఈ మాసంలోని 21రోజు, 23, 25, 27, 29వ రోజుల్లో వచ్చే రాత్రుల్లోనే తాఖ్ రాత్(పవిత్రమైన రాత్రి) అంటారు. రంజాన్ మాసంలోని అఖరి పది రాత్రుల్లో బేసి రాత్రుల్లో షబేఖదర్‌ను అన్వేషించాలని మహమ్మద్ ప్రవక్త పేర్కొన్నట్లు ఖురాన్‌లో ఉంది.


నమాజ్ చేస్తున్న దృశ్యం


ముస్తాబైన మసీదు

ఖురాన్ అవతరించిన మాసం



రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ అవతరించింది. ఇతరులకు సహాయం చేయడంతో పాటు, దైవారాధనలో నిమగ్నం కావడం పుణ్యఫలాన్నిస్తుంది.

-డి.ఖాదర్‌వలి, ప్రభుత్వ మండల ఖాజీ

ఆరోగ్యానికి ఉపవాస దీక్షలు మేలు చేస్తాయి



రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. రంజాన్ మాసంలో నేను తప్పనిసరిగా ఉపావాస దీక్ష పాటిస్తాను. ఇలా చేస్తే దైవ భక్తితో పాటు ఆరోగ్యానికి సైతం మేలు కలుగుతుంది.

-మహబూబ్‌ఖాన్, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి

అల్లా అనుగ్రహం కోసం..



రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిస్తాం. గతంలో నిరంతరం మసీదులకు వెళ్లకున్నా, ఈ మాసంలో క్రమం తప్పకుండా నమాజ్ చేస్తే అల్లా అనుగ్రహం లభిస్తుంది.

-హుస్సాన్‌బాషా, కొలిమిగుండ్ల

కర్నూలు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు హాజరై క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన సభ్యులకు అవార్డులు ప్రదానం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా పతినిధులు హాజరయ్యారు.



షటిల్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్, మెన్స్ సింగిల్‌లో విజేతగా నిలిచిన టీజీ భరత్‌కు షీల్డ్ అందజేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇతరులు



బహుమతి ప్రదానోత్సంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పత్తికొండ, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, బీవీ జయనాగేశ్వరరెడ్డి



షీల్డ్ అందుకుంటున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ


పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

ఫిషింగ్ హార్బర్లను ప్రైవేటీకరించం

• శాసనమండలిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి ఫిషింగ్ హార్బర్లను ప్రైవేటీకరించే యోచన లేదని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం శాసనమండలిలో సభ్యులు రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్లపై అడిగిన ప్రశ్నలకు మంత్రి బీసీ సమాధానమిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో మూడు ఫిషింగ్ హార్బర్లు పనిచేస్తున్నాయ న్నారు. 2019-24 మధ్య కాలంలో 9 కొత్త ఫిషింగ్ హార్బర్ల నిర్మా ణాలకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఫిషింగ్ హార్బర్లను ప్రైవేటీక రించే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రి సభకు తెలియజేశారు.

ఎస్జీటీల సీనియారిటీ జాబితా విడుదల

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ తత్సమాన అర్హత కలిగిన సీనియారిటీ జాబితాను విడుదల చేసినట్లు డీఈవో శామ్యూల్ పాల్ గురువారం తెలిపారు. ఈ జాబితాను డీఈవో బ్లాక్ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఈ నెల 23న సాయంత్రం లోపు సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో సంప్రదించాలని చెప్పారు.

శ్రీమఠానికి రూ. 3.25 లక్షల విరాళం

మంత్రాలయం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి అమెరికాకు చెందిన భక్తుడు అనంతస్వామి రూ.3.25 లక్షలు దైనందిక సేవకు రూ.1.25 లక్షలు, అన్నదానానికి రూ. లక్ష, గోశాలకు రూ.1లక్ష, విరాళం ఇచ్చినట్లు మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజరు వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ తెలిపారు. భక్తుడు గురువారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ.3.25 లక్షలు చెక్కును విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

నియామక ప్రక్రియ నిలిపివేత

కర్నూలు హస్పిటల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కడప జోన్-4 పరిధిలోని కాంట్రాక్టు ఫార్మసీ ఆఫీసర్ల ఉద్యోగాలకు సంబంధించిన నియమాక ప్రక్రియ (నెం.02/2025) హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ప్రకారం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ (కడప) డా.బి. రామగిడ్డయ్య ఓ ప్రకటనలో తెలిపారు. హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే పరిస్థితిని సమీక్షించి నియామక ప్రక్రియ చేపడుతామని తెలిపారు.

ఏడాది కుమారుడితో శ్రీశైలానికి..

• మల్లన్న సన్నిధికి కన్నడ భక్తులు


గొడుగు నీడలో తల్లి ఒడిలో ఏడాది కుమారుడు మల్లయ్య

కోసిగి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని బాగల్‌కోట జిల్లా బానహట్ట తాలుకాకు చెందిన ఆనంద్ హేరేమట్, జ్యోతి హేరేమట్ దంపతులు ఏడాది కొడుకుతో శ్రీశైలానికి పాదయాత్రగా బయల్దేరారు. వీరికి పెళ్లయి ఏడేళ్లయినా సంతానం కలగకపోవడంతో సొంతూరు నుంచి సుమారు 745 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలానికి ఐదేళ్ళ పాటు పాదయాత్ర చేశారు. 2024లో వారికి కుమారుడు జన్మించాడు. కుమారుడి మల్లయ్య అనే పేరు పెట్టారు. ఏడాది వయస్సు ఉన్న కుమారునితో కలిసి పాదయాత్రగా శ్రీశైలానికి తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకోడానికి బయల్దేరి గురువారం కోసిగి చేరుకున్నారు.

ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో మహిళ ఆత్మహత్యాయత్నం


పురుగుల మందు డబ్బాతో మహిళ

ఎమ్మిగనూరు/ రూరల్, మార్చి20(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తాళలేక పట్టణానికి చెందిన వెంకటలక్ష్మి అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారంచోటు చేసుకుంది. బాధితురాలు ఫైనాన్స్ కంపెనీలో 2018లో ఇంటిని తాకట్టుపెట్టి రూ.19లక్షలు లోన్ తీసుకుంది. వివిధ సందర్భాల్లో అప్పు చెల్లించింది. అప్పటి నుండి తనకు ఎన్‌వోసీ ఇవ్వాలని ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యానికి ఫోన్ చేసినా స్పందించలేదని ఆమె అన్నది. మరలా డబ్బు చెల్లిస్తేనే ఎన్‌వోసీ ఇస్తామని చెప్పడంతో ఆమె ఆత్మహత్యాయత్నం చేసింది. అక్కడున్నవారు అడ్డుకున్నారు. ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె కోరింది.

స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్సీ


స్పీకర్‌తో ఎమ్మెల్సీ బీటీ నాయుడు

కర్నూలు అర్బన్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ బీటీ నాయుడు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరిం చారు. రెండోరి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో బీటీని స్పీకర్ అభినందించారు.

దరఖాస్తు గడువు పెంపు

పాణ్యం, మార్చి 20(ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ ఫ్లోరమ్మ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం, 5 వతరగతి, బ్యాక్‌లాగ్ అడ్మిషన్ల దరఖాస్తు తేదీని మార్చి 25 వతేదీ వరకు పెంచారని, 9866559668, 9440725929 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయుడి తీరు దారుణం

• అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థినులు, తల్లిదండ్రుల ఆందోళన
• ఏనుగుమర్రి హైస్కూల్ వద్ద ఉద్రిక్తత
• సస్పెండ్ చేసిన అధికారులు


విద్యార్థినుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సీఐ

ప్యాపిలి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏనుగమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు బొజ్జన్న తీరు దారుణంగా ఉందని, విద్యార్థినులు, ఉపాధ్యాయినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థినులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. గురువారం ఉదయం 8 గంటలకు పాఠశాల వద్దకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న ఆ ఉపాధ్యాయుడు విధులకు రాలేదు. ఆగ్రహించిన తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. సీఐ వెంకటరామిరెడ్డి, సిబ్బందితో చేరుకొని ఆందోళనకారులను నిలువరించారు.

ఆ సారు ఉంటే బడి మానుకుంటాం

ఆ సారు తమపై అసభ్య కరంగా వ్యవహరిస్తున్నాడని, ఆయన ఉంటే తాము బడి మానుకుంటామని విద్యార్థినులు చెప్పారు. నోటితో చెప్పలేని విధంగా దుర్భాషలాడుతాడని, బయట చెప్పలేని విధంగా వ్యవహరిస్తాడన్నారు. ఇటువంటి టీచర్‌ను పాఠశాలలో లేకుండా చేయాలని, లేనిపక్షంలో తాము బడి మానుకుంటామని విద్యార్థునులు చెబుతున్నారు.

విద్యాశాఖ మంత్రి స్పందించాలి

విద్యార్థునులతో పాటు తమపై కూడా ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఉపాధ్యాయినులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్, హోంమంత్రి అనిత స్పందించాలని ఉపాధ్యాయినులు కోరారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నంద్యాల నూనెపల్లె/ఎడ్యుకేషన్: నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం ఏనుగుమర్రి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్న బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ రాజకుమారి, డీఈవో జనార్దన్‌రెడ్డి గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉపాధ్యాయుడు బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో సస్పెండ్ చేశామని చెప్పారు. విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించడమే కాకుండా విద్యార్థినుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించినట్లు ఎంఈవో, డిప్యూటీ ఈవోలు తమ నివేదికల్లో వెల్లడించినట్లు తెలిపారు. విద్యార్థినుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఉపాధ్యాయుడిపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నివేదికలో పేర్కొనడంతో విద్యార్థినులను విచారించినట్లు తెలిపారు. ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఈఈ బాధ్యతల స్వీకరణ

నంద్యాల మున్సిపాలిటీ మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శివప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సార్బీసీ సర్కిల్ 2 పరిధిలోని పాణ్యం 2 డివిజన్‌లో బాధ్యతలు స్వీకరించిన ఈఈ శివప్రసాద్‌కు డీఈఈలు వెంకటేశ్వర రెడ్డి, సత్యవిజయకుమార్, రాజశేఖర్, నాగభూషణం, సత్యవిజయకుమార్‌లతో పాటు ఏఈలు పరిపాలన సిబ్బంది నాగేంద్రప్ప తదితరులు అభినందనలు తెలిపారు.

మేయర్ అక్రమ ఆస్తులపై విచారణ జరపాలి : సోమిశెట్టి


మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు అర్బన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మేయర్ కోట్ల రూపాయల అక్రమాస్తులు కూడగట్టారని, వెంటనే విచారణ జరిపించాలని 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం నగర పాలక సంస్థ కార్పొరేటర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలసాయిబాబ ట్రస్టు నుంచి వ్యక్తిగత ఖాతాకు రూ.85 లక్షలు వేయించుకున్నారని, జొహరాపురం రోడ్డులోని బుడేఖాన్ మసీద్ మన్యానికి చెందిన 12.30 ఎకరాల భూమిని ఆక్రమించి అనుచరులతో ప్లాట్లు వేయించి అమ్ముకు న్నారని ఆరోపించారు. కార్పొరేటర్ కురువ పరమేష్ మాట్లాడుతూ మేయర్‌కు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయో వెల్లడించాలన్నారు. కార్పొరేటర్ జకీయ అక్సారీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేద్దామంటే మేయర్ అడ్డు పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేటర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ నగరంలో చివరకు చికెన్ వేస్టు తరలించే కాంట్రాక్టు ఇచ్చేందుకు పరశురామ్ అనే వ్యక్తి వద్ద రూ.10 లక్షలు లంచం తీసుకున్నారని ఆరోపించారు. సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేటర్లు పద్మలతారెడ్డి, మాణిక్యమ్మ, రమణమ్మ, విజయకుమారి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు అబ్బాస్, బి.రామాంజనేయులు పాల్గొన్నారు.

అవినీతి నిరూపిస్తే రాజీనామా

• ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత దీక్ష



ఆదోని టౌన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అవినీతి చేయలేదని, చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని వైసీపీ నాయకురాలు, కర్నూలు జిల్లాలోని ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ వాల్మీకి శాంత అన్నారు. ఆదోనిలోని కోట్ల సర్కిల్‌లో గురువారం 'జగనన్నా.. న్యాయం చెప్పన్నా' అంటూ నిరసన దీక్ష చేపట్టారు. శాంత మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల అనంతరం చైర్ పర్సన్ పోస్టుకు రూ.కోట్లలో బేరం జరుగుతున్నా అవినీతి మచ్చలేని తన పేరును జగనన్న ఎంపిక చేశారన్నారు. అక్రమ బిల్లులను మంజూరు కాకుండా అడ్డుకున్నందుకే తనను పదవి నుంచి దించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి కూడా తన వివరణ తీసుకోకుండానే తమ పార్టీకి చెందిన అసమ్మతి కౌన్సిలర్లతో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం కోరడం అర్థరహితమన్నారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడం కోసం ఓ కౌన్సిలర్ మిగతా కౌన్సిలర్లకు ముందస్తుగా రూ.50 వేలు పంపిణీ చేశారని, తనను ఒడిస్తే మరో రూ.లక్ష ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఓ వైస్ చైర్మన్‌కు రూ.5 లక్షలు, ఓ మాజీ ప్రజాప్రతినిధికి పెద్ద మొత్తం అందజేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. అవిశ్వాసంపై జగనన్నకు ఫిర్యాదు చేశానని, సమాధానం కోసం ఎదురు చూస్తున్నానని ఆమె చెప్పారు.

పాతాళగంగలో విద్యార్థి మృతి

శ్రీశైలం మార్చి 20(ఆంధ్రజ్యోతి): పాతాళగంగ మెట్ల మార్గం వద్ద విషాదం చోటు చేసుకుంది. వివరాలివి.. హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు గురువారం శ్రీశైలం పాతాళగంగలో దిగారు. వీరిలో కులు కుతుబ్‌షా కళాశాలలతో పాలిటెక్నిక్ డిప్లమా చదువుతున్న సాయి తేజ(18) ఈత రాక నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడు కరీంనగర్ జిల్లా జమ్మికుంట వాసి, హైదరాబాద్ ఉప్పుగుడా హస్టల్‌లో ఉంటు చదువుకుంటున్నాడు. శ్రీశైలం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుడికి జైలు, జరిమానా

కర్నూలు లీగల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో బాలికను వేధించిన నిందితుడికి రెండు సంవత్సరాల కారాగార శిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ కర్నూలు పోక్సో కోర్టు న్యాయాధికారి ఇ.రాజేంద్రబాబు గురువారం తీర్పు చెప్పారు. ఆదోని మండలం చిన్నహరివాణం గ్రామానికి చెందిన నిందితుడు రామకృష్ణారెడ్డి (22) ఓ బాలికతో చనువుగా ఉండేవారు. బాలిక ఇంటర్మీడియట్ పూర్తి చేసి కర్నూలులోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరంలో చేరింది. నిందితుడు తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. అతను మద్యానికి అలవాటు పడ్డాడని తెలిసి బాలిక మాట్లాడటం మానేసింది. దీంతో ఓ రోజు నిందితుడు నేరుగా ఆమె చదువుకుంటున్న కళాశాలకే వచ్చి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. బాలిక తాత పెద్దల సమక్షంలో నిందితుడ్ని హెచ్చరించి పంపించేశాడు. అయినా వేధిస్తుండటంతో విసిగిపోయిన బాలిక తల్లిదండ్రులతో కలిసి ఉలింద కొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలిక మైనర్ కావడంతో నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆ తర్వాత నిందితున్నిఅరెస్టు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో నిందితునిపై నేరం రుజువు కావడంతో రెండు సంవత్సరాల కారాగార శిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు. ఆ జరిమానాతో పాటు నష్టపరిహారం కూడా బాలికకు చెల్లించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీవీ శ్రీనివాసులు వాదించారు.

డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

• పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత


కూటమి నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కల్లూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఈనెల 22న ఓర్వకల్లు మండలం పూడిచెర్లకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ రానున్నారని విజయవంతం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత పిలుపునిచ్చారు. గురువారం మాధవీనగర్‌లోని గౌరు నివాసంలో ఎన్డీఏ కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పాణ్యం నియోజకవర్గం అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారనుందని, ఇప్పటికే ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ఓర్వకల్లు శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. పూడిచెర్ల గ్రామంలో ఫారం పాండ్ ఏర్పాటుకు భూమిపూజ చేసి అనంతరం బహిరంగసభలో పాల్గొంటారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు సభను విజయవంతం చేయాలన్నారు. చింతా సురేష్‌బాబు, రవీంద్ర సుబ్బయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

YEMMIGANUR MUNICIPALITY

E-Procurement Tender Notice No.21/General Fund/2024-25/E1, Dt. 20-03-2025

మునిసిపల్ సాధారణ నిధులతో 9 పనులు గాను రూ.26.94 లక్షలతో అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరములకు apeprocurement.gov.in నుండి పొందగలరు.

సం/- కమీషనరు, ఎమ్మిగనూరు పురపాలక సంఘం, ఎమ్మిగనూరు.

ప్రపంచ అటవీ దినోత్సవ శుభాకాంక్షలు

❖ అడవులను, వన్యప్రాణులను సంరక్షించండి.
❖ అడవులను అగ్ని ప్రమాదాల నుండి కాపాడడంలో సహకరించండి.
❖ అడవిలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగినా ఈ టోల్ ఫ్రీ నెంబరుకు సంప్రదించండి : 1800119334

కర్నూలు జిల్లా వాసులకు ఆహ్లాదం కొరకు: నగర పర్యావరణాన్ని, ఆహ్లాదాన్ని పంచడానికి అటవీశాఖ వారు 3 నగర వనాలను అందుబాటులోకి తెచ్చింది : 1.గార్గేయపురం పుల్లయ్య పార్క్, 2. వెంగన్న బావి దగ్గర 3. కోటేకల్ ఆదోని టౌన్ నందు అభివృద్ధి చేశారు.

శ్రీ పి.రంజిత్ బాషా IAS, జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్, కర్నూలు జిల్లా.
శ్రీమతి ఆర్.యశోదబాయి IAS, Chief Conservator fo Forests, Kurnool Circle.
పి.శ్యామల, IFS, జిల్లా అటవీశాఖాధికారి మరియు అధికారులు

కర్నూలు నగరపాలక సంస్థ, కర్నూలు

ఆర్.సి.నెం.1137/2015/A1 తేదీ : 20.03.2025

పత్రికా ప్రకటన

కర్నూలు నగర పాలక సంస్థకు చెందిన ఈ క్రింద తెలిపిన మార్కెట్లు మరియు పార్కింగ్ స్థలాలు మొ॥లగు వాటికి 2025-2026 సంవత్సరమునకు గాను ఫీజులు వసూలు చేయు హక్కును లీజుకు ఇచ్చుటకు గాను తేదీ: 27-03-2025న ఉదయం 11:00 గంటలకు కర్నూలు నగర పాలక సంస్థ న్యూ కౌన్సిల్ హాల్ నందు కమీషనర్ గారిచే లేక వారిచే నియమించబడిన అధికారిచే వేలం జరుపబడును.

వ. సంఖ్య	పాట వివరములు	పాట ధరవత్తు
1.	కింగ్ మార్కెట్‌లోని కూరగాయల వ్యాపారము, కుండలు మొదలగునవి.	రూ.6,35,000/-
2.	కింగ్ మార్కెట్ ప్రక్కన ఉన్న చేపల మార్కెట్	రూ.1,35,000/-
3.	నగర పాలక సంస్థ ఆఫీసు నందు పార్కింగ్ స్థలము	రూ.1,12,000/-
4.	కిడ్స్ వరల్డ్ పార్క్ వద్ద గల పార్కింగ్ స్థలము	రూ.3,95,000/-
5.	శ్రీనివాస క్లాత్ మార్కెట్ వద్ద గల పార్కింగ్ స్థలము	రూ.3,42,000/-
6.	వినాయక ఘాట్ వద్ద గల పార్కింగ్ స్థలము	రూ. 37,500/-

వేలంలో పాల్గొనుటకు ఆసక్తి కలవారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీ, ప్రాపర్టీ డాక్యుమెంట్స్, సోల్వెన్సీ సర్టిఫికేట్ తో పాటు సొంత చిరునామాతో అఫిడవిట్ తప్పక సమర్పించవలెను.

ఇతరములు :
ఎ) వేలం ఎమౌంట్ నగదు రూపంలో గాని లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో మాత్రమే ఇవ్వవలెను, చెక్కులు తీసుకొనబడవు.
బి) వేలము లో హెచ్చు పాట దారుడు మొదట చెల్లించిన ధరవాత్తు పోను మిగిలిన పాట మొత్తము మరియు 18% జి.యస్.టి, 2% స్టాంప్ డ్యూటీ చెల్లించి తగిన రశీదు పొందవలయును. ఇతర వివరముల కొరకు రెవెన్యూ సెక్షన్/ రెవెన్యూ అధికారి వారిని సంప్రదించగలరు.

సం/- కమీషనర్, కర్నూలు నగర పాలక సంస్థ, కర్నూలు.



కావలెను
ప్రముఖ ఆఫీస్‌లో పని చేయుటకు మహిళ టెలికాలర్స్ కావలెను. జీతం: 15,000/- నుండి 30,000/- వరకు. వివరములకు సంప్రదించండి. సెల్: 98494 57243. AJL-229533

అన్ని కులాల సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, సచివాలయం, డాక్టర్ సంబంధాలు కలవు. స్టార్ మ్యారేజ్ బ్యూరో, నంద్యాల జిల్లా. సెల్ : 87908 44959. (2వ సంబంధాలు కలవు.) AJL-229088

కావలెను
నంద్యాలలోని నూనెపల్లె నందు గల ఆఫీసులో 50 మందికి వంట చేయుటకు వంట మనిషి కావలెను. సంప్రదించవలసిన సెల్ నెంబరు : 98481 85333. AJL-229089

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647 AJA- 226984

WANTED TECHNICAL PERSONS
Evaluators for purchase of used cars. Candidates with Prior experience / Freshers (ITI / Diploma / Degree) / Service Advisors (4 W) may apply. 4W Driving License is compulsory. Cont: 8333929186. AJA-727

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



మల్లన్న ప్రసాదం అందజేత



మల్లన్న ప్రసాదాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు, మార్చి 20(ఆంధ్రజ్యోతి): పలు ప్రభుత్వ శాఖల చీఫ్ సెక్రటరీలకు గురువారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ప్రసాదాన్ని అందజేశారు. ఇటీవల శ్రీశైలంలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగియడం పట్ల పలువురు సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య అధికారులకు మల్లన్న ప్రసాదం అందజేస్తున్నారు. ఇందులో భాగంగా పంచాయతీ రాజ్ సెక్రటరీ శశిభూషణ్, జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్‌లకు స్వామిఅమ్మవార్ల ప్రసాదం, శేష వస్త్రం, పాగాలంకరణ వస్త్రం, రుద్రాక్షలు, కంకణాలు అందజేశారు. అలాగే ఆయా శాఖలకు సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు.

సమస్యల పరిష్కారానికే ఉద్యమాలు

ఆత్మకూరు, మార్చి 20(ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరానికే ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్, సీనియర్ నాయకుడు రాజశేఖర్ అన్నారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాలు, తాగునీటి కోసం అనేక పోరాటాలు సాగించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయా సమస్యలపై పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని సూచించారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నరసింహనాయక్, రణధీర్, సుధాకర్, సురేంద్ర, ఇస్మాయిల్, వీరన్న తదితరులు ఉన్నారు.

సారాతో జీవితాలను నాశనం చేసుకోవద్దు



స్వాధీనం చేసుకున్న, నాటుసారా బైక్‌తో ఎక్సైజ్ అధికారులు

ఆత్మకూరు రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సారాతో జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సీఐ కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని సిద్ధాపురం గ్రామంలో నవోదయం కార్యక్రమంలో భాగంగా జాగృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసారా దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సారా తయారీ, విక్రయాలతో పోలీస్ కేసుల్లో చిక్కి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సారా తయారీ మానాలని కోరారు. అనంతరం సిద్ధాపురం గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఎవరైనా నాటు సారా తయారీ, విక్రయాలకు పాల్పడితే 14405కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ఇదిలా ఉంటే సిద్దాపురం గ్రామ శివర్లాలోని క్రాస్ రోడ్డు వద్ద దాడులు నిర్వహించి ఓ బజాజ్ మోటార్ సైకిల్‌పై 60 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జగదీష్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న నీటి ముంపు నిర్వాసితులు

నందికొట్కూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపులో భూములు కోల్పోయి ఉద్యోగం పొందిన లస్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎస్ఎస్ఆర్ఎస్ శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిర్వాసితుల ఔట్‌సోర్సింగ్ లస్కర్ల సంఘం అధ్యక్షుడు నాగన్న కోరారు. గురువారం నందికొట్కూరు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఔట్‌సోర్సింగ్ లస్కర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టులో భూములు, స్థలాలు, ఇళ్లు కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇస్తామని 1986 ఏప్రిల్ 15న అప్పటి ప్రభుత్వం జీవోను విడుదల చేసిందన్నారు. వచ్చే నెల 15 నాటికి జీవో విడుదలై 40 సంవత్సరాలవుతున్నా తమ జీవితాల్లో వెలుగులు లేవని అన్నారు. 98 జీవో ప్రకారం సీనియారిటీ ప్రకారం లస్కర్లను రెగ్యులర్ ఉద్యోగులుగా నియామకం చేయాలని, లస్కర్లలో కూడా కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆయన కోరారు. సమావేశంలో లస్కర్లు సోమేశ్వరుడు, శివశంకర్ పాల్గొన్నారు.

రెండు టిప్పర్లు సీజ్

మహానంది, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం గాజులపల్లి మెట్ట వద్ద అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు మైనింగ్ ఏడీ వేణుగోపాల్ తెలిపారు. గురువారం గాజులపల్లి సమీపంలో నుంచి అక్రమంగా మట్టిని నంద్యాల వైపు తరలిస్తుండగా గుర్తించామన్నారు. సిబ్బంది సహాయంతో రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు ఏడీ చెప్పారు. మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

పన్నులు వసూలు చేయండి

గడివేముల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను, నీటి పన్నులను త్వరగా వసూలు చేయాలని డీపీవో షేక్.జమీవుల్లా ఎంపీడీవోను ఆదేశించారు. గడివేముల పంచాయతీని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్త వ్యర్థాలను మురికి కాలువలో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవగుప్త, ఈవోఆర్డీ మహిధర్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో

పోషణ్ భీ.. పడాయి భీపై శిక్షణ

ఆత్మకూరు, మార్చి 20(ఆంధ్రజ్యోతి): కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన పోషణ్ భీ.. పడాయి భీ కార్యక్రమంపై గురువారం అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇచ్చారు. ఆత్మకూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ శిక్షణకు ఆత్మకూరు, వెలుగోడు, బండిఆత్మకూరు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సూర్యకుమారి మాట్లాడుతూ పోషణ్ భీ.. పడాయి భీ అనేది పిల్లలకు సమగ్రమైన, నాణ్యమైన ప్రారంభ ప్రేరణ, పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు దోహదపడుతోందని అన్నారు. ప్రత్యేకించి అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 0 నుంచి మూడేళ్ల లోపు పిల్లలకు నవచేతన కార్యక్రమం తద్వారా పిల్లల తల్లులకు పోషణ గూర్చి అవగాహన కల్పించాలని వివరించారు. 3 నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు ఆదర్శ శీల కార్యక్రమం కింద ఆటపాలతో కూడిన విద్యను నేర్పించి వారిలో



శిక్షణ కార్యక్రమానికి హాజరైన అంగన్‌వాడీ వర్కర్లు

నైపుణ్యం వెలికి తీయాలని అన్నారు. దీనివల్ల పిల్లల్లో శారీరక, మానసిక, సామాజిక పరికత్వత కల్గుతుందని చెప్పారు. అలాగే పిల్లలు సమర్థవంతంగా పాఠశాలకు వెళ్లేందుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శివకుమారి, అంజలి, కుమారి, కోమల, రమ, వినోలియా ఉన్నారు.

మిడుతూరు: పోషణ్ భీ- పడాయ్ భీ పట్ల గురువారం స్థానిక ఉర్దూ పాఠశాల యందు సూపర్‌వైజర్లు వరలక్ష్మి, రేణుకాదేవి ఆధ్వర్యంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సూపర్‌వైజర్లు మాట్లాడుతూ ప్రీ స్కూల్‌కు వస్తున్న పిల్లల చదువుతోపాటు తల్లి బిడ్డల పోషణ మరియు వారి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి పెరుగుదలతోపాటు వయస్సుకు తగ్గ బరువు ఉన్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. అనారోగ్యంగా ఉన్న పిల్లలను పునరావాస కేంద్రాలకు పంపవలసిందిగా అంగన్‌వాడీలకు సూచించారు. ఆరోగ్యకరమైన బిడ్డలుగా ఉండేందుకు తల్లులకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వరలక్ష్మి

విజన్ 2027 విజయవంతం చేయాలి

నంద్యాల మున్సిపాలిటీ మార్చి 20 (ఆంధ్రజ్యోతి): విజన్ 2027ను విజయవంతం చేసి మన ఊరి స్వచ్ఛతలో మన మందరం భాగస్వాములం కావాలని మున్సిపల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడీఎంఏ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర ఎండీలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల మున్సిపల్ కమాండ్ కంట్రోల్ రూపంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ నిరంజన్ రెడ్డి, సహాయ కమిషనర్ వెంకటదాసు, మున్సిపల్ ఇంజనీర్ గుర్రప్ప యాదవ్, ఎస్ఎస్ మురళీధర్ ఎస్ఐలు శివప్రసాద రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పిన్సిపల్ సెక్రటరీ, సీడీఎంలు పలు విషయాల్లో మున్సిపల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ఇటీవల జరిపిన కందుకూరు తణుకు పర్యటనల్లో ఆయా మున్సిపాల్టీలో ఉన్న ప్రధాన లోపాలను గుర్తించి విజన్ 2027లో భాగంగా అన్ని మున్సిపాల్టీలను శోభాయమానంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారన్నారు. ప్రధానంగా గార్బేజి, డ్రైనేజీ, డంప్ యార్డు, వాటర్ బాడీస్‌ల నిర్వహణ లోపభూయిష్టంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించారన్నారు. వీటి నిర్వహణను గాడిలో పెట్టడానికి అన్ని శాఖ సమన్వయంతో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వాహించాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు అన్ని శాఖల అధికారులు విజన్ 2027ను విజయవంతం చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల సిబ్బందిపై ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడీఎంలు అధికారులకు గుర్తు చేశారు.

ఆలయ నిర్మాణంపై విచారణ



ప్రజలతో మాట్లాడుతున్న సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి

పాములపాడు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఆలయంపై ఫిర్యాదు రావడంతో విచారణకు వచ్చినట్లు జిల్లా దేవదాయశాఖ అధికారి మోహన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు దళిత సామాజిక వర్గీయులు గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయం ప్రదేశంలో రామాలయం కడుతున్నారని అన్నారు. చెన్నకేశవస్వామి దేవాలయానికి సంబంధించి మాన్యం ఉందని, చెన్నకేశవస్వామి దేవాలయం కట్టకుండా రామాలయం నిర్మిస్తున్నారని కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో దేవదాయశాఖ అధికారులు విచారణకు వచ్చినట్లు ఆయన చెప్పారు. సీఐ సురేశ్‌కుమార్‌రెడ్డి ఇరువర్గాలతోపాటు దేవదాయశాఖ అధికారులతో స్టేషన్ వద్ద విడి విడిగా మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్దన్, ఏఈ రవికుమార్, దేవదాయశాఖ స్థపతి సుబ్రమణ్యం, నారాయణ పాల్గొన్నారు

స్థలాలు ఇచ్చే వరకు పోరు

నంద్యాల రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరు సాగిస్తామని సీపీఐ హెచ్చరించింది. ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ ఆధ్వర్యంలో బాధితులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ప్రియదర్శినికి అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దిన్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి, పట్టణ కన్వీనర్, సుశీలమ్మ, గోస్పాడు సీపీఐ కార్యదర్శి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు వెంకటేశ్వర్లు

జూపాడుబంగ్లా, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు అన్నారు. మండ్లే గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల వేతనం విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోందని అన్నారు. ప్రతి వారం బిల్లులు చెల్లించకుండా చట్టాన్ని తుంగలో తొక్కి బిల్లులు విడుదల చేయకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఉపాధి పనుల దగ్గర టెంట్లు మజ్జిగ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రతి కూలీకి 200 రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎం నాయకులు సుధాకర్, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

సోలార్ రైతులకు న్యాయం చేయండి

పాణ్యం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిన్నాపురం, కందికాయపల్లి గ్రామాల్లో సోలార్ రైతులకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన పాణ్యం తహసీల్దారు నరేంద్రనాథ్ రెడ్డిని కలిసి రైతుల సమస్యలపై చర్చించారు. ఎన్నో యేళ్లుగా సాగులో ఉన్న ఆరుగురు రైతుల భూముల్లో ఇతరులు సాగులో ఉన్నట్లు సర్వేయర్లు చూపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటకృష్ణ, రామచంద్రుడు పాల్గొన్నారు.

పిచ్చుకలను కాపాడుకుందాం



నంది రైతు సమాఖ్య కార్యాలయంలో పిచ్చుకల దినోత్సవం

నంద్యాల కల్చరల్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): అంతరిస్తున్న పిచ్చుకలను కాపాడుకుందామని అంతర్జాతీయ శాస్త్రవేత్త డా. రవీంద్రనాథ్ అన్నారు. గురువారం నంది రైతు సమాఖ్య కార్యాలయంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిచ్చుకలు రైతుల నేస్తాలని, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవని, సెల్ తరంగాలు, రేడియేషన్, పర్యావరణ కాలుష్యం వల్ల పిచ్చుకల మనుగడ కష్టమైందన్నారు. పిచ్చుకలు మనుగడకు అవసరమైన ప్రాధాన్యత అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. దంత వైద్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ పిచ్చుకల జీవన విధానం పై కవితలు వినిపించారు. కార్యక్రమంలో డా. హయగ్రీవాచార్యులు, మురళీకృష్ణారావు, వ్యవసాయ రంగ నిపుణులు మాధవస్వామి, ఓబులపతి, రఫి, రైతు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏ సమస్య వచ్చినా అమ్మకు చెప్పుకోవాలి

నందికొట్కూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఇంటా, బయట ఎక్కడైనా సమస్య ఎదురైనా ముందుగా అమ్మకు చెప్పుకోవాలని సోషల్ వర్కర్స్ మద్దయ్య, శోభారాణిలు విద్యార్థినుల కు సూచించారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ స్టేట్ లీగల్ సర్వీ సెస్ అథారిటీ, నందికొట్కూరు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆదేశాల మేరకు ప్యానెల్ లాయర్, సోషల్ వర్కర్ మద్దయ్య, సోషల్ వర్కర్ శోభారాణిలు బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. 2012లో ఏర్పడిన పోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలకు న్యాయ వ్యవస్థ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఏ సమయంలోనైనా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ప్రార్థనా మందిరాలను శుభ్రంగా ఉంచండి

నందికొట్కూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపాల్టీ పరిధిలోని కర్నూలు రోడ్డులోని తబ్లిక్ జమాత్, హమ్లెహదీస్ ఈద్గాలను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ ఛైర్మన్ సుధాకరరెడ్డి అన్నారు. గురువారం ఈద్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకు వచ్చే ముస్లింలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈద్గాలను శుభ్రం చేయించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ డీఈఈ నాసీర్ హుస్సేన్, ఏఈ దినేష్ కుమార్‌లను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చాంద్‌బాషా, అబ్దుల్ రావూఫ్, కురువ శ్రీను పాల్గొన్నారు.

ఐస్‌క్రీమ్ పుల్లపై అరణ్య రోదన



ఐస్‌క్రీమ్‌పుల్లపై 90 సూక్ష్మచిత్రాలు



ఐస్‌క్రీమ్‌పుల్లపై చిత్రాలు గీస్తున్న కోటేష్

నంద్యాల కల్చరల్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): నేడు ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఐస్‌క్రీమ్ పుల్లపై అరణ్యరోదన అనే పేరుతో 90 సూక్ష్మచిత్రాలు చిత్రీకరించాడు నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్. ఐస్‌క్రీమ్ పుల్ల కూడా ఒక చెట్టు నుండి వచ్చినదే కాబట్టి ఐస్‌క్రీమ్ పుల్ల మీద మైక్ పెన్ను, మైక్రోబ్రష్‌తో పోస్టర్ కలర్స్ ద్వారా 90 సూక్ష్మ చిత్రాలను 3 గంటల సమయంలో చిత్రించానని ఆయన తెలిపారు.

బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలి



నిరసన వ్యక్తం చేస్తున్న పురపాలక ఉపాధ్యాయులు

నంద్యాల ఎడ్యుకేషన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): బదిలీల చట్టం నుంచి మున్సిపాలిటీ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నంద్యాలలో మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, శివకుమార్, దేవేంద్రుడు, సుబ్బారాయుడు, నళిని, నిర్మల, సుధారాణి, మహేశ్వరి, శారదలు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో మొదటిసారిగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని పురపాలక పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టారని అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు మున్సిపల్ యూఎల్‌బీలు ఉన్నాయని, అవి నంద్యాల, ఆదోనిలో ఉన్నాయని తెలిపారు. నంద్యాల, ఆదోని మధ్య 170 కిలో మీటర్ల దూరం ఉండడం వల్ల ఉపాధ్యాయులు అనేక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. 2025 బదిలీ చట్టంతో తాము పూర్తిగా నష్టపోతామని, వెంటనే ఎవరి యూఎల్‌బీల్లో వారిని బదిలీ చేయాల్సిందిగా కోరారు.

పాఠశాలకు రూ.5 లక్షల ఫర్నీచర్ అందజేత



ఫర్నీచర్‌తో దాత రాజేశ్

నంద్యాల ఎడ్యుకేషన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నంద్యాల సంజీవనగర్‌లోని రామకృష్ణా ఎయిడెడ్ పాఠశాలకు పూర్వ విద్యార్థి పద్మారాజేశ్ రూ.5లక్షల విలువైన ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ అడ్వాంటా సీడ్స్ సంస్థకు చెందిన సీఎస్ఆర్ అనే ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు ఫర్నీచర్‌తో పాటు సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాలు, కంప్యూటర్లను అందజేశామని అన్నారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ కోఆర్డినేటర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న వ్యవసాయాధికారులు

నంద్యాల ఎడ్యుకేషన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో వ్యవసాయాధికారులు తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయులు, రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి ప్రసాదరావులు తనిఖీలు నిర్వహించారు. శ్రీ రాయల్ ఆగ్రో ఏజన్సీస్, నంది ఏజన్సీస్, లక్ష్మీవెంకటేశ్వర, పద్మావతి ట్రేడర్స్ దుకాణాల్లో అనుమతి పత్రాలు, రశీదులు, నిల్వలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు సమర్పించకపోవడంతో పలు బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన సుమారు రూ.16,72,000 విలువైన ఉత్పత్తుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాదారులు ప్రభుత్వ అనుమతి పొందిన బయో ఉత్పత్తులనే విక్రయించాలని, లేదంటే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

మహానంది ఆలయంలో అంతర్గత బదిలీలు

మహానంది, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మహానంది ఆలయంలో వివిధ విభాగాల్లో పని చేసే రెగ్యులర్ ఉద్యోగులతోపాటు ఏజన్సీ ప్రతిపాదికన విధులు నిర్వహించే పారిశుధ్య సిబ్బంది అంతర్గత బదిలీలు చేస్తూ గురువారం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఆలయంలో ఉదయం పూట టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌గా నాగమల్లయ్య, మధ్యాహ్నం వేళల్లో సీనియర్ అసిస్టెంట్ పసుపుల సుబ్బారెడ్డిలు విధులు నిర్వహిస్తారని చెప్పారు. అలాగే రెగ్యులర్ సిబ్బందికి భక్తుల వసతి సౌకర్యాల్లో భాగంగా పారిశుధ్యం, దర్శనాలు, వసతి గృహాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగిస్తూ బదిలీ చేశారు. వీరితో పాటు ఏజన్సీ ఉద్యోగులు 65 మందిని కూడా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ప్రదేశం నుంచి మరో అంతర్గతంగా బదిలీ చేశారు. శుక్రవారం నుంచి బదిలీ ఆదేశాలు అమలులోకి వస్తాయని ఈవో పేర్కొన్నారు.

ఆస్పత్రి సిబ్బందిపై రోగి బంధువుల దాడి

నంద్యాల క్రైం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నంద్యాల సర్వజన ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బందిపై రోగి బంధువులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గురువారం నంద్యాల పట్టణం నందమూరి నగర్ కు చెందిన నరసమ్మ అనే మహిళ అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి తీసుకు వచ్చిందన్నారు. వైద్యులు పరీక్షిస్తుండగా ఆస్పత్రి సిబ్బంది హరికృష్ణ నరసమ్మ బంధువులను పక్కకు వెళ్లాలని సూచించాడన్నారు. దీంతో ఆగ్రహించిన రోగి బంధువులు హరికృష్ణపై దాడికి పాల్పడ్డారు. రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘ టనా స్థలానికి వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆస్పత్రి విధుల కు ఆటంకం కలిగించడంతోపాటు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని రెండో పట్టణ పోలీసులకు ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు రెండో పట్టణ సీఐ ఇస్మాయిల్ తెలిపారు.

పీడీఎస్ రైస్ పట్టివేత

నంద్యాల క్రైం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నంద్యాల తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని విజయ పాలడెయిరీ సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ రైస్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తాలూకా ఎస్ఐ గంగయ్య యాదవ్ తెలిపారు. గురువారం విజయ డెయిరీ సమీ పంలోని ప్రాంతంలో 40కేజీలు ఉన్న 195బియ్యం ప్యాకెట్లు రవాణాకు సిద్ధంగా ఉన్నాయన్న సమాచారం రావడంతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 195బియ్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆ ప్రాంతంలో పీడీఎస్ రైస్‌ను ఎవరు నిల్వ ఉంచారు, లోడింగ్ చేసి ఎక్కడికి తరలిస్తున్నారనే విషయంపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

గడివేముల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గడిగరేవుల హైస్కూల్‌లో ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మారెన్న (61) నంద్యాల పట్టణంలోని తన ఇంటి వద్ద గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. మధ్యాహ్నం వరకు విధులు నిర్వహించి అనంతరం ఇంటికి వెళ్లాక కొద్ది సేపటికి గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మారెన్న మృతితో పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీటీఎఫ్ నాయకులు మాధవస్వామి, నగిరి శ్రీనివాసులు, రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు సాంబశివుడు, జిల్లా కార్యదర్శి మానపాటి రవిలు సంతాపం తెలిపారు.

కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు

చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పురుగు మందు దుకాణదారులు కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏవో రంగసేతాజీ హెచ్చరించారు. గురువారం చాగలమర్రి గ్రామంలోని ముత్యాలపాడు బస్టాండులోగల ఎస్వీఏజెన్సీ దుకాణాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. మందుల శాంపిల్స్‌ను తీసుకున్నారు. ఏవో మాట్లాడుతూ బయోమందులు విక్రయించరాదని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులు సంక్షేమ పథకాల కోసం గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకోవాలని, రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని అన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి


యర్రగుంట్లలో వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

శిరివెళ్ల, మార్చి 20(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎల్పీవో రాంబాబు తెలిపారు. మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో డీఎల్పీవో రాంబాబు ఆధ్వర్యంలో సంతమార్కెట్ బహిరంగ వేలంపాటలను అధికారులు గురువారం నిర్వహించారు. గత ఏడాది కబేళాకు రూ.1.26 లక్షలు రాగా ఈ ఏడాది రూ.50 వేలు పెరిగి రూ.1.76 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. వారపు సంత, దినసరి మార్కెట్‌కు వేలంపాటలు నిర్వహించగా పాటదారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో వాయిదా వేశారు. 24వ తేదీ సాయంత్రం వేలంపాట నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసశర్మ, పంచాయతీ కార్యదర్శి హరిలీల, సర్పంచ్ సుభహాన్ అలీ, ఎంపీటీసీ-2 కమతం జయరామిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహిళలకు స్వయం ఉపాధి

కోవెలకుంట్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : పేదింటి మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టుమిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తుందని ఎంపీడీవో వర ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బనగానపల్లె యోజకవర్గంలోని కోవెలకుంట్లకు రెండు కుట్టుమిషన్‌కేంద్రాలు మంజూరయ్యాయని అన్నారు. ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, పనిచేసే మొబైల్‌నెంబరు, పాస్‌పోర్టుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు వయసు 20 నుంచి 40లోపు ఉండాలని, దరఖాస్తులను సచివాలయాల్లో అందజేయాలన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

డోన్ రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): డోన్ పట్టణ హైవే సమీపంలోని షిరిడీ సాయిబాబా ఆలయ అభివృద్ధికి దాతలు రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. డోన్ పట్టణానికి చెందిన చిప్పగిరి సుబ్రహ్మణ్యం ఆయన సతీమణి సుభద్రల కుమారుడు నాగేంద్రప్రసాద్, కోడలు విజయలక్ష్మితో కలిసి రూ.5 లక్షల విరాళాన్ని షిరిడీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు సీఎం శ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

రుద్రవరం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరంలోని ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి స్థానిక మంచా పెద్ద నరసింహుడు, నారాయణమ్మ దంపతులు లక్ష్మీనరసింహుడు గురువారం రూ.లక్ష విరాళం అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకరిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో బొంత కాశయ్య, నాగేంద్ర, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం



ధర్నా చేస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ (శిరివెళ్ల), మార్చి 20(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణను చేపడుతోందని మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ ఆరోపించారు. ప్రాణాలైనా అర్పించి ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ నివేదికను సీఎం ఆమోదించినందుకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగేళ్ల కరుణాకర్, ఓబులేసు, సామేలు, వెంకటేష్, ఏసు, సుజాత, నాగేష్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక విషయాలపై పోటీ

చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి వాసవీ డిగ్రీ కళాశాలలో 23న నియోజకవర్గస్థాయిలో ఆధ్యాత్మిక, పౌరాణిక విషయాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పోలిశెట్టి గురువారం తెలిపారు. ఉగాది, శ్రీరామనవమి పండుగల సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. 108 ప్రశ్నలకు ఖాళీలను పూరించే పద్ధతిలో పరీక్ష ఉంటుందని అన్నారు. మహాభారతం, భాగవతం, పురాణ విశేషాలపై పోటీ పరీక్ష ఉంటుందని అన్నారు. విజేతలైన వారికి మొదటి బహుమతి రూ.5,116, రెండో బహుమతి రూ.2,516, మూడవ బహుమతి రూ.1,516, నాల్గో బహుమతి 1,116 నగదును దాతలచే అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

నూతన చట్టాలను రద్దు చేయాలి


ధర్నా చేస్తున్న నాయకులు

బేతంచెర్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను రద్దు చేయాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు వైబీ వెంకటేశ్వర్లు, పట్టణ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం వారు ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల లారీ ఆటో మోటారు కార్మికుల జీవితాలు రోడ్డున పడుతారన్నారు. భారత న్యాయ సంహిత (106) 1, 2 చట్టాన్ని అమలు చేయాలని చూస్తుందని, దీని వల్ల కార్మికులపై రూ.లక్షలు జరిమానాలు, సంవత్సరాల తరబడి శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి, జె.శ్రీనివాసులు, యు.హరిప్రసాద్ శెట్టి, రాముడు, టి.రాముడు, నారాయణ, ధనుంజయుడు, బాషా, వెంకటేశులు, మధు, ఎం.మద్దయ్య, కుల్లాయి సుదాకర్, మధు, మనోజ్, సత్యబాబు, షేక్షావ, కేశవ్ పాల్గొన్నారు.

వైసీపీ పాపం.. ప్రజలకు శాపం

- పునాదులకే సచివాలయం, ఆరోగ్య సేవా కేంద్రం
- ఐదేళ్లు గడిచిన సాగని పనులు
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు


శెట్టివీడులో పిల్లర్లతో ఆగిన సచివాలయ భవన పనులు

చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ శాపం కారణంగా సచివాలయ ఉద్యోగులకు భవనాలు లేక విధులు నిర్వహించేందుకు అవస్థలు పడుతున్నారు. మండలంలోని శెట్టివీడు గ్రామంలో సచివాలయం, రైతు సేవా కేంద్రం లేక పంచాయతీ కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సచివాలయం, రైతు సేవా కేంద్రం భవన పనులు నేటికి పునాదులకే పరిమితమయ్యాయి. ఒకే గదిలో సచివాలయ ఉద్యోగులు, వ్యవసాయ సిబ్బంది విధులు నిర్వహించేందుకు సతమతమవుతున్నారు. మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కూడా లేక పోవడంతో ఆయా శాఖల ఉద్యోగులు ఇక్కట్లకు గురవుతున్నారు. భవనాలు నిర్మించేందుకు పునాదులు తీసి పిల్లర్లకే పరిమితం చేశారు. నేటి వరకు పనులు పూర్తి కాకపోవడంతో ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గదులు లేకపోవడంతో వరండాలోనే కూర్చోవాల్సి వస్తోంది. వ్యవసాయ సహాయకులు చాగలమర్రి గ్రామంలోని మూడో ఆర్‌బీకే కేంద్రంలో విధులు నిర్వహించాల్సి వస్తోంది. చెత్త చెత్తారం వేసుకునేందుకు మంజూరు చేసిన డస్ట్‌బిన్‌లు కూడా ఉన్న ఒక్క గదిలోనే మూలన పడేశారు. వాటిని ప్రజలకు పంపిణీ చేయలేదు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించలేక పోతున్నామని ఆయా శాఖల ఉద్యోగులు వాపోతున్నారు. సచివాలయం, రైతు సేవా కేంద్ర భవన పనులు పూర్తి చేసి సమస్యలను పరిష్కరించాల ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.


పంచాయతీలో మూలన పడేసిన డస్ట్‌బిన్‌లు


పునాదుల్లోనే రైతు సేవా కేంద్రం

పెట్రోల్ పంపుల వద్ద వసతులు కల్పించకుంటే చర్యలు


పెట్రోల్ బంక్‌ను పరిశీలిస్తున్న తహసీల్దారు శ్రీనివాసులు

ఉయ్యాలవాడ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పెట్రోలు, డీజిల్ పంపుల వద్ద వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన వసతులు కల్పించకుంటే చర్యలు తప్పవని తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు. గురువారం మాయలూరు గ్రామంలోని నయారా పెట్రోల్ బంకులో తనిఖీలు చేపట్టారు. పెట్రోలు, డీజిల్ రేట్లను, వాటి పరిమాణాలు ఆయన పరిశీలించారు. ఫైర్ సేఫ్టీ, తాగునీరు, గాలి మిషన్, రేట్ల పట్టిక, టావు, సేల్స్ మెన్ నెంబర్లు డిస్‌ప్లే చేయకపోవటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్టాకు రికార్డులను పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దారు ప్రసాదుబాబు, సిబ్బంది ఉన్నారు.

ఎంఈవో 1గా రఘురామిరెడ్డి బాధ్యతల స్వీకరణ

ఉయ్యాలవాడ, మార్చి 20(ఆంధ్రజ్యోతి): మండల విద్యాధికారి1 గా రఘురామిరెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈయన నంద్యాలలోని సర్వ శిక్షా అభియాన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంఈవో1గా విధులు నిర్వహిస్తున్న అనూరాధ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

● బడి బయట ఉండి, మధ్యలో బడి మానవేసిన బాలికలకు కస్తూర్బా బాలికల పాఠశాలల ప్రవేశాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని ఎంఈవో1 రఘురామిరెడ్డి గురువారం తెలిపారు. మండలంలో సీఎస్సీ యాప్‌లో 62 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరిని గుర్తించి కేజీబీవీ ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలన్నాని ఉపాధ్యాయులకు సూచించారు.

పలుకూరు రామేశ్వర ఆలయం భూముల సర్వే

బనగానపల్లె, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలోని రామేశ్వరస్వామి భూమిని సర్వేయర్‌లు గురువారం సర్వేయర్ల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈవో బ్రహ్మానందరెడ్డి సమక్షంలో 308 సర్వే నంబర్‌లోని 4 ఎకరాల్లో అక్రమమైనింగ్ జరుగుతున్నట్లు గుర్తించిన దేవదాయశాఖ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. దీంతో సర్వేయర్ల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి 4 ఎకరాల హద్దును చూపించారు. సర్వే రిపోర్టును ఈవో బ్రహ్మానందరెడ్డికి అందించనున్నారు. కలెక్టర్, దేవదాయ కమిషనర్‌కు సర్వే నివేదికను అందించనున్నట్లు ఈవో బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ఘనంగా సాయిబాబా పల్లకీ సేవ

కొలిమిగుండ్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కొలిమిగుండ్లలోని సాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబాఆలయంలో గురువారం పల్లకీసేవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వీడీ రాజగోపాల్‌కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బాబాబకు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం బాబా ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బనగానపల్లె, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణ గురువారం తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మానసవీణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. కాబట్టి అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

చౌక దుకాణాల తనిఖీ

రుద్రవరం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నకంబలూరు, నల్లవాగుపల్లె గ్రామాల్లో గురువారం సీఎస్‌డీటీ సోమశేఖరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖరయ్యలు చౌకదుకాణాలను తనిఖీ చేసినట్లు తహసీల్దారు మల్లిఖార్జునరావు తెలిపారు. వీటితో పాటు రుద్రవరంలో 3, కొండమాయపల్లెలో 1 చౌకదుకాణం తనిఖీ చేసినట్లు తెలిపారు.

ప్రయాణికులకు కూలింగ్ మినరల్ వాటర్


ఉచిత మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభిస్తున్న డీఎం

కోవెలకుంట్ల, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : కోవెలకుంట్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ను పంపిణీ చేయడం సంతోషించదగ్గదని కోవెలకుంట్ల ఆర్టీసీ డిపో మేనేజరు తిరుపతయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో ఎండలు అధికంగా ఉండడంతో ప్రయాణికులకు తాగునీటికి ఇబ్బందుల పడకుండా ఉండేందుకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

500 క్యూసెక్కుల నీటి ప్రవాహం


రాజోలి ఆనకట్టను పరిశీలిస్తున్న డీఈ, ఏఈ

చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజోలి ఆనకట్ట వద్ద కుందూ నీటి మట్టం తగ్గింది. గురువారం కేసీకెనాల్ డీఈ పుల్లయ్య, ఏఈ జమాల్‌వలి నీటి ప్రవాహన్ని పరిశీలించారు. ఆయకట్టు రైతులకు నీరందించేందుకు ఆనకట్టవద్దగల 500 క్యూసెక్కుల నీటిలో 200 ఇడమడక చానల్, 50 క్యూసెక్కులు చాపాడుచానల్‌కు నీటిని విడుదల చేశారు. ఎగువ నుంచి నీరు రాకపోవడంతో ఆనకట్ట వద్ద ఉన్న నీటినే ఆయకట్టు రైతులకు కాలువల ద్వార సరఫరా చేశారు. నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

రైతులకు న్యాయం చేస్తాం: ఆర్డీవో


రైతులతో మాట్లాడుతున్న డోన్ ఆర్డీవో నరసింహులు

బేతంచెర్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : సోలార్ పవర్, విండో పవర్ ప్లాంట్లకు భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తామని డోన్ ఆర్డీవో నరసింహులు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాష్‌బాబు అధ్యక్షతన సోలార్ విండో పవర్‌ల ప్రతినిధులతో పాటు కొలుములపల్లె, ముద్దవరం గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముద్దవరం, కొలుములపల్లె గ్రామాల పరిధిలో సోలార్ పవర్ విండో పవర్ ప్లాంట్లు ఏర్పాట్లుకు సర్వే నిర్వహించామని అన్నారు. ప్రభుత్వం ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ మారెమ్మ గుడి ప్రతిష్ఠ

చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.తండా గ్రామంలో సేవాలాల్ మహరాజ్ మారెమ్మ గుడి ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సుగాలి మహిళలు ఆలయం ముందు ప్రత్యేక దుస్తులు ధరించి ఆచార వ్యవహారాలను పాటించారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటాలతో గ్రామోత్సవం చేశారు.

కస్తూర్బా ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సంజామల, మార్చి 20: సంజామల కేజీబీవీలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,11 తరగతుల్లో ప్రవేశాల కోసం 9,10 మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలేఖ గురువారం కోరారు. అనాధ, బడి బయట పిల్లలు డ్రాపౌట్, పేద బాలికలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్లు పరిగణించబడతాయన్నారు.

మురుగులో పంప్‌హౌస్ పథకం



చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని న్యూబిల్డింగ్స్ సమీపంలో పంప్‌హౌస్ పథకం మురుగు నీటిలో, ముళ్లకంపల మధ్య ఉంది. ప్రజలకు నీరందించే పంప్‌హౌస్ పథకం వద్ద మురుగు నీరు నిలిచి దుర్గంధంగా మారింది. పైపుల ద్వారా నీరు కలుషితమవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీరు సంబంధిత వాటర్ వర్క్స్ నీరు వదిలేందుకు మురుగు నీటి వద్దకు వెళ్లి నీటిని విడుదల చేయాల్సి ఉంది. పంచాయతీ సిబ్బంది కళ్లముందే మురుగు నీటిలో పంప్‌హౌస్ ఉన్న పట్టించుకోకుండా వదిలేశారు. ఈ మురుగు నీటిలో పందులు సైతం స్వైరవిహారం చేస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి పంప్‌హౌస్ పథకం వద్ద మురుగు నీరు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయండి

రుద్రవరం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందలూరు నుంచి మాచినేనిపల్లె, బి.నాగిరెడ్డిపల్లె మెట్ట వరకు రహదారి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సుమారుగా ఏడాది గడుస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ గుంతల రహదారితో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


నిలిచిపోయిన రోడ్డు మరమ్మతు పనులు

నోరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి


ప్రజలకు నోటి ఆరోగ్యంపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ

బేతంచెర్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : సమాజంలోని ప్రతి ఒక్కరూ నోటి ఆరోగ్యంపై దంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అధికారి డా.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పట్టణ పురవీధుల గుండా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డా.స్వప్న, వాణిప్రియ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సంపూర్ణ పౌష్టికాహారం

కొలిమిగుండ్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో సంపూర్ణ పోషకాహారం అందిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరి, ఎంపీడీవో ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల ఎంపీడీవో కార్యాలయంలో సీడీపీవో, సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్ బీ పడాయి బీ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కేంద్రప్రభుత్వ పథకాన్ని పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని అధికారులు సూచించారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కోవెలకుంట్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ ప్రధాన కార్యదర్శి షరీఫ్ అన్నారు. గురువారం కోవెలకుంట్లలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 9నెలలైనా డీఏలు, నూతన పీఆర్సీ, పెండింగ్ బకాయిలు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అధికార ప్రతినిధి వీరబ్రహ్మం పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రానికి రూ.29.18 లక్షల ఆదాయం


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

బనగానపల్లె, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి క్షేత్రంలో గురువారం ఆలయ ఈవో చంద్రుడు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి పర్యవేక్షణలో హుండీని లెక్కించారు. గత 4 నెలల 22 రోజుల కాలానికి గాను భక్తులు స్వామివారిపై భక్తితో హుండీలో నగదు వేశారు. ఆలయానికి హుండీ ద్వారా 29,18,630లు ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. బండి మహేశ్వరరెడ్డి, ర్చకులు మహేశ్‌శర్మ, సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్ , సేవకులు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డోన్ రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు అన్నారు. మండలంలోని యాపదిన్నె గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో గురువారం జిల్లా మలేరియా అధికారి గ్రామాన్ని సందర్శించారు. మురుగునీరు నిల్వ లేకుండా ప్రజలు జాగ్రత్త తీసుకోవాలన్నారు. హెల్త్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట డోన్ సబ్ యూనిట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, కొత్తబురుజు పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, హెల్త్ సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్ల పరిశీలన

రుద్రవరం, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సీసీ రోడ్లను గురువారం క్వాలిటీ కంట్రోల్ డీఈ మోహన్‌రావు గురువారం సీసీ రోడ్లను పరిశీలించారు. ఇటీవలే ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు రూ.55లక్షలతో ఒక కిలోమీటరు వరకు నిర్మాణం చేపట్టారన్నారు. ఫోర్‌కట్టర్‌తో శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ కమాల్‌సాహెబ్, క్వాలిటీ కంట్రోల్ ఏఈ నాగలక్షుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కనకాద్రిపల్లెలో వైద్య శిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

కొలిమిగుండ్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కొలిమిగుండ్ల మండలంలోలని కనకాద్రిపల్లె గ్రామంలో రాంకోసిమెంట్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రాంకో సిమెంట్ హెడ్ రెడ్డి నాగరాజు ఆదేశాల మేరకు డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో 206 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

ఏపీ అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా ఇమాం కాశీం



కోవెలకుంట్ల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఇమాంకాశీం (శ్రీకాంత్) అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడరుగా నియమితుయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ తనకు అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడరుగా రావడానికి సహాయ సహకారాలు అందించిన మంత్రి బీసీ జనార్దనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రాసం భారమైంది..!

● ట్రాక్టర్ గడ్డి రూ.15 వేలకు పైనే



చాగలమర్రి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పశుగ్రాసం ధరలు మండిపోతున్నాయి. ఎండు గడ్డిని కొనే స్థోమత లేక రైతులు పశువులను అమ్ముకుంటున్నారు. బోర్ల కింద సాగు చేసిన వరి గడ్డిని ట్రాక్టర్ రూ.12 వేలు నుంచి రూ.15 వేలు వరకు రేటుతో కొనుగోలు చేస్తున్నారు. కొందరు రైతులు పండించిన వరి గడ్డిని ఇతర ప్రాంతాలకు ట్రాక్టర్ రూ.15 వేలతో విక్రయిస్తున్నారు. బోర్ల కింద సాగు చేసిన పశుగ్రాసం కూడా తుఫాన్ వర్షాలతో దెబ్బతింది. పశుగ్రాసం లేకపోవడంతో పాల దిగుబడి కూడా తగ్గుముఖం పట్టింది. ప్రభుత్వం స్పందించి పశుగ్రాసం అందించాలని కోరుతున్నారు.